స్థాపితము 1925 రిజిష్టర్ నెం ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 153 :: హైదరాబాద్, సోమవారము 12 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

ప్రభుత్వోద్యోగి 'ఆందోళన' జరుపరాదు

నిబంధనల్లో కొత్త సవరణ

హైదరాబాద్, జూన్ 11

ప్రభుత్వోద్యోగి యేవిధమైన ప్రదర్శనములోను, సమ్మెలోను లేక వీటిని [illegible]డు కార్యకలాపాలలోను జోక్యం పెట్టుకోరాదు.

ప్రదర్శనమునకు సంబంధించినంతవరకు నిరసన సూచకంగాగాని ఆందోళనను వ్యక్తంచేయు రీతిలోగాని పుండేగుర్తు కార్డులను (బాడ్జీలు) ధరించటంకూడ నిషేధార్హముగా పేర్కొనబడినది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నిబంధనలకు గవర్నర్ ప్రవేశ పెట్టిన సవరణ ప్రకారం యీ ప్రకటన వెలువరచబడింది.

భాషా అల్పసంఖ్యాకుల నివేదిక

మద్రాస్, జూన్ 11. భాషా అల్పసంఖ్యాకుల నివేదిక సమలుపరచుటకు దేశములోని 5 జోనల్ కౌన్సిళ్ళు సంయుక్త సమావేశము జరిపి కార్యక్రమాన్ని చర్చించుట ప్రయోజనకరమేకాక ఫలవంతము కూడ కాగలదని కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడిచట అన్నారు. ఈ విషయములో త్వరలోనే న్యూఢిల్లీలో 6 జోనల్ కౌన్సిళ్ళ సంయుక్త సమావేశము జరుపనున్నట్లుకూడ మంత్రి సూచించారు 1956 సెప్టెంబర్ లో రాష్ట్రాల మంత్రులు పార్లమెంటు అంగీకరించిన భాషా అల్పసంఖ్యాకుల నివేదికలో దేశమునందలి వివిధ ప్రాంతాలలోని భాషా అల్పసంఖ్యాకులకు కొన్ని రక్షణలు కల్పించబడినవి.

జూన్ 3 వ వారంలో ఒరిస్సాలో కాంగ్రెసు ప్రభుత్వ స్థాపన

అహ్మదాబాదుకు సమీపంలో మరో నూనెగని

నూనె ఖనిజవాయువు కమిషన్‌చే కనుగొనబడిన తీరు

డెహ్రాడూన్, జూన్ 11

అహ్మదాబాదుకు 17 మైళ్ళ దూరంలో తాలూకా పట్టణం కాలోల్ వద్ద నూనెగనిక్రొత్తగా కనుగొనబడినది.

నూనె మరియు ఖనిజ వాయువు కమిషన్ ఈ గనిని కనుగొన్నటుల కేంద్ర గనులు ఇంధనతైల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. సోవియట్ నిపుణుల సహాయంతో భారతీయ ఇంజనీర్లు లోరింగ్ వేసి కనుగొన్న తొలి నూనెగని ఇదేనని వీరన్నారు. కాంబేకు 80 మైళ్ళు ఉత్తరానగల ఈ నూనెగనిని అంకిలేశ్వర్ నూనెగనితో పోల్చవచ్చని నూనె ఎట్టి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రవహిస్తున్నదని వీరు తెలిపారు.

గుజరాత్ నూతన రాజధాని నిర్మాణానికై ఎంపిక చేయబడిన స్థలం [illegible] నూనెగని ఇప్పుడు నూనె మరియు ఖనిజ వాయువు కమిషన్ రూఢిగా తెల్పగలదని శ్రీ మాలవీయ వివరించారు. మేహసనా జిల్లాలోని కాలోల్‌లో నూనెగని బయల్పడటం దృష్ట్యా గుజరాత్ తన రాజధాని నిర్మాణ పథకంలో తగుమార్పులు చేసుకొనవలసి ఉంటుందని అన్నారు.

ఇంకా కాలోల్ చుట్టుపట్ల నాల్గు వందల చదరపు మైళ్ళ ప్రాంతంలో నూనెకయి త్రవ్వకాల జరుపాల్సి ఉంటుంది.

గుజరాత్ రాజధాని నగరం

నూనెబావులు రాజధాని నిర్మాణానికి అడ్డంకి కాదని కేంద్ర ఆర్థిక మంత్రి

అహ్మదాబాద్, జూన్ 11

గుజరాత్‌కు రాజధానిని నిర్మించదలుస్తున్న గాంధినగర్ వద్ద నూనెబావులు బయల్పడటం వలన అక్కడ రాజధాని నిర్మాణ ప్రయత్నం విరమించ వలసిన అవసరంలేదని లాన్ ఏంజిల్స్‌కన్నా గాంధినగర్ పెద్దగా ఉండబోదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయి అభిప్రాయపడ్డారు.

లాస్‌ఏంజిల్స్‌వద్ద నూనె బావులు చాలాకలవని అక్కడ అవి ఒక సమస్యగా తయారుకానప్పుడు గాంధినగరు వద్ద నూనెబావులు వెలువడినంత మాత్రాన రాజధాని నిర్మాణానికి అడ్డంకి ఏమీ ఉండబోదని వీరన్నారు. ఒకవేళ అహ్మదాబాదును శాశ్వత రాజధానిగా ఉంచుకోదలుచుకున్నా తమకు అభ్యంతరము లేదన్నారు.

కరీంనగర్ జిల్లా మున్నూరుకాపు సభ

పెద్దపల్లిలో జూన్ 18న

హైదరాబాద్, జూన్ 11

కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు మహాసభ యీనెల 18న శ్రీ అన్నం విశ్వనాథం అధ్యక్షతన పెద్దపల్లిలో జరుగుతుంది. రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సభను ప్రారంభిస్తారు సికింద్రాబాదు-హైద్రాబాదులకుచెందిన 8 వందలమంది ప్రతినిధులు యిందు పాల్గొంటారని కరీంనగర్ జిల్లానుంచి 8 వేల మంది ప్రతినిధులు దీనికి హాజరవుతారని తెలుస్తున్నది. ఇంకాతుసభకు వచ్చే ప్రముఖులలో శ్రీయుతులు కె. వి. నరసింగరావు, గౌతులచ్చన్న, బొజ్జా నరసిములు, పి. నరసింగరావు, చొక్కారావులు వున్నారని తెలుస్తున్నది.

భగోళ శాస్త్ర పరిశోధన కేంద్రం యేర్పాటు చేయాలి

రాష్ట్ర గవర్నర్‌కు శాస్త్రజ్ఞుల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 11

గాయత్రి పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతి స్వాములవారి ఆధ్వర్యాన ఒకరాయబారవర్గం రాష్ట్రగవర్నర్ శ్రీ ధీమసేన్ సచార్‌ను కలుసుకొని ప్రాచీన భగోళ శాస్త్రములో పరిశోధన జరుపుటకు జ్యోతిష్యాది శాస్త్రవిషయాలలో విద్యార్థులకు పరిచయం కల్పించేందుకు ఒక కేంద్రం నెలకొల్పవలసిందని అభ్యర్థిస్తూ ఒక మెమొరాండాన్ని అందచేశారు. చాల అమూల్యమైన విజ్ఞాన విషయాలు మారు జాతకపత్ర గ్రంథాల చాటున మరుగున పడివున్నాయని వాటిని, వెలుగులోనికి తెచ్చేందుకుకూడ యీ కేంద్రం కృషి చేస్తుందని మెమొరాండంలో వారు పేర్కొన్నారు.

గవర్నర్ శ్రీ సచార్ తనకులుసుకున్న యీ రాయబారవర్గ సభ్యులు చెప్పిన విషయాలను శ్రద్ధతో విని యీ వ్యవహారం గురించి అవసరమైన చర్యలు తీసుకొనుటకై యూనివర్సిటీ ఉపాధ్యక్షునికి దీనికి సంబంధించిన కాగితాన్ని పంపుతానని హామీ యిచ్చారని తెలుస్తున్నది. ఈ రాయబారవర్గంలో శ్రీ వి. టి. వి. రామానుజస్వామి, (జ్యోతిర్వేదసంపత్) శ్రీ పాణ్యం రామకృష్ణశర్మ, శ్రీ మాధవశర్మ, శ్రీ డి. హెచ్. సోమయాజి, ప్రభృతులు కలరు.

హిందూస్తాన్ మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీ

ఉత్పత్తిచేసిన పరికరాలు త్వరలో విదేశాలకు ఎగుమతి

బెంగుళూర్, జూన్ 11

హిందూస్తాన్ మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీత్వరలోనే విదేశాలకు యంత్ర పరికరాలను ఎగుమతి చేయగలదు.

ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎమ్. కె. మాతుల్లా నేటి ఉదయం విలేఖరులతో ముచ్చటిస్తూ పశ్చిమ జర్మనీకి ఒక "ఫఖ్" మెషీన్ ఎగుమతి చేయబడిందని. 10 లక్షల పశ్చిమ జర్మన్ మార్కుల విలువగల యంత్రాల ఎగుమతికి బేరాలు సాగుచున్నవని చెప్పారు. యూరోపు దేశాలలో ఫ్యాక్టరీ ఉత్పత్తిచేసే పరికరాల వాడకాన్ని పెంచుటకు త్వరలో ఉద్యమాన్నధికతరం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఈ ఫ్యాక్టరీలో తయారగు పరికరాల ఉత్పత్తి ఖరీదు విదేశాలలో కన్నా తక్కువేనని, నాణ్యతకు కూడ యివి పేరు మోసినవని, యూరోపులో ఒకప్పుడు తయారుచేయబడుచున్న పరికరాలకన్నా యీ ఫ్యాక్టరీలో నిర్మింపబడు పరికరాలు ఎన్నో రెట్లు మెరుగ్గా యున్నవని ఆయన తెలిపారు.

మనాలిలో ప్రధాని శ్రీ నెహ్రూ

మనాలి, జూన్ 11

ప్రధాని శ్రీ నెహ్రూ మొన్న జోగీందర్ నగర్ నుండి యిచటికి విచ్చేసినతర్వాత ప్రశాంతంగా గడిపారు గత రెండువారాలనుండికులూలోయ తీవ్ర వేడికి గురి అయి యుండెనుకాని మొన్న రాత్రి యీ ప్రాంతమంతా మేఘావృతమై, స్వల్ప వర్షం కురియుటవల్ల శీతల తాపవారణం యేర్పడింది. నిన్న కూడ ప్రధాని విశ్రాంతి తీసుకున్నారు. సాయంత్రము మాత్రము నూతనముగా నిర్మింపబడిన టూరిస్టు రెస్టు హౌజును దర్శించారు.

విస్తృత పథకాల వల్ల ఆర్.టి.సి. ఇబ్బందులు

అందుకే ప్రజల విమర్శలకు గురికావాల్సి వస్తున్నదని శ్రీ గురుప్రసాద్

హైద్రాబాద్, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ నిర్వాహక వర్గం పెక్కు యిబ్బందులకు లోనుకావలసి వచ్చుచున్నదనీ, కొన్ని పర్యాయాలు ప్రజలు తీవ్రంగా విమర్శించుటకూడా జరుగుచున్నదని యిదంతా వివిధ విస్తృతపథకాలు చేపట్టుటవల్లనేనని నేడిచట ప్రారంభమైన ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఉద్యోగుల తెలంగాణ శాఖ వార్షిక సర్వసభ్య సమావేశంలో మాట్లాడుచు ఆర్. టి. సి. ప్రధానాధికారి శ్రీ గురుప్రసాదు అన్నారు.

అయినా యిబ్బందులను యేదో విధంగా తీర్చుకొనుట జరుగుచున్నదని ప్రజలకు సంపూర్ణ సంతృప్తిని యివ్వగలమని ఆయన చెప్పారు.

వేతనాల రివిజన్‌నుగూర్చి మాట్లాడుచు యీ విషయాన్ని పరిశీలించుటకు ఆర్. టి. సి. బోర్డు ఒక కమిటీని యేర్పాటుచేసిందని, కమిటీ జూలై మధ్యభాగంలో పని వారంభిస్తుందని శ్రీ గురుప్రసాద్ ప్రకటించారు.

కమిటీ వేతనాల నధికంచేయు విషయాన్ని పరిశీలించి సంతృప్తికరమైన పరిష్కారాన్ని సూచించగలదని ఆయన ఆశించారు.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. ఎల్. అంజయ్య సమావేశము వారంభిస్తూ సిబ్బందికై అమలుపరచిన నూతన స్కేళ్ళు అధిక యిబ్బందులను కలిగించాయని కార్మికుల వైతికవిలువ కూడ వాటివల్ల తగ్గిపోయిందని గత 10 సంవత్సరాలలో దేశములోని అన్ని పరిశ్రమల్లోని కార్మికుల వేతనాలు పెరిగినవని, ఆర్. టి. సి. లో యింకా తక్కువ వేతనాలుండుట దురదృష్టకరమని అన్నారు.

పరిశ్రమాభివృద్ధికై కార్మికులు కృషిచేయాలని ఆయన కోరారు.

వివిధ కమిషన్‌లు ఆర్. టి. సి. పనిచేయు విధానమును పరిశీలించి యీ పరిశ్రమ సేవలను గుర్తించినవని అయినా కమిషన్‌లు రోడ్డు రవాణాలో తమకు తగిన అనుభవం లేనందున కొన్ని నిరుపయోగమైన సూచనలు చేశాయని కార్పొరేషన్ వాటిని క్రమంగా పరిశీలించాలని కార్పొరేషన్ సక్రమంగా పని చేయుటకు పెక్కు మార్పులు అవసరమేనని శ్రీ అంజయ్య చెప్పారు.

సంఘ ప్రధాన ఉపాధ్యక్షుడు శ్రీ పి. వెంకటేశ్వరరావు పతాకము నావిష్కరించుటతో కార్యక్రమము లారంభమైనవి. తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ ఎమ్. షర్ఫొద్దీన్ సమావేశాని కధ్యక్షత వహించారు.

తెలంగాణ జిల్లాలలో పనిచేయు 2 వేల ఆర్. టి. సి ఉద్యోగులవద్దాన 60 మంది ప్రతినిధులు యీ సమావేశములో పాల్గొన్నారు.

బోనోం ప్రతిపాదనకు సోవన్న ఫౌమా తిరస్కృతి

జెనీవా, జూన్ 11

ఆగ్నేయ ఫ్రాంస్‌లోని పక్‌లీస్ లెయిన్స్‌లో ముగ్గురు లావోస్‌యువ రాజుల సమావేశం జరుపాలని పశ్చిమ దేశాల అనుకూల యువరాజు బోనోం చేసిన ప్రతిపాదనను లావోస్ తటస్థ నాయకుడు యువరాజు సోవన్న ఫౌమా నిన్నతృణీకరించాడు. ఇంతకు ముందు సూచించిన రీతిన ముగ్గురు యువరాజులు స్విట్జర్ల్యాండులోని జాస్నేన్‌లో సమావేశం కావాలని సోవన్న ఫౌమా పట్టుబట్టారు.

అహ్మదాబాదుకు సమీపంలో మరో నూనెగని

నూనె ఖనిజవాయువు కమిషన్‌చే కనుగొనబడిన తీరు

డెహ్రాడూన్, జూన్ 11

అహ్మదాబాదుకు 17 మైళ్ళ దూరంలో తాలూకా పట్టణం కాలోల్ వద్ద నూనెగనిక్రొత్తగా కనుగొనబడినది.

నూనె మరియు ఖనిజ వాయువు కమిషన్ ఈ గనిని కనుగొన్నటుల కేంద్ర గనులు ఇంధనతైల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. సోవియట్ నిపుణుల సహాయంతో భారతీయ ఇంజనీర్లు లోరింగ్ వేసి కనుగొన్న తొలి నూనెగని ఇదేనని వీరన్నారు. కాంబేకు 80 మైళ్ళు ఉత్తరానగల ఈ నూనెగనిని అంకిలేశ్వర్ నూనెగనితో పోల్చవచ్చని నూనె ఎట్టి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రవహిస్తున్నదని వీరు తెలిపారు.

గుజరాత్ నూతన రాజధాని నిర్మాణానికై ఎంపిక చేయబడిన స్థలం [illegible] నూనెగని ఇప్పుడు నూనె మరియు ఖనిజ వాయువు కమిషన్ రూఢిగా తెల్పగలదని శ్రీ మాలవీయ వివరించారు. మేహసనా జిల్లాలోని కాలోల్‌లో నూనెగని బయల్పడటం దృష్ట్యా గుజరాత్ తన రాజధాని నిర్మాణ పథకంలో తగుమార్పులు చేసుకొనవలసి ఉంటుందని అన్నారు.

ఇంకా కాలోల్ చుట్టుపట్ల నాల్గు వందల చదరపు మైళ్ళ ప్రాంతంలో నూనెకయి త్రవ్వకాల జరుపాల్సి ఉంటుంది.

జెనీవాలో కెన్నడీకి కృశ్చేవ్ సమర్పించిన నివేదికలు

టాస్ వార్తా సంస్థచే వివరాల ప్రచురణ

బెర్లిన్, జూన్ 11

జర్మన్ శాంతి ఒడంబడిక, అణ్వస్త్రాల పాటవపరీక్షా నిషేధ ఒడంబడిక అను రెండుఅంశాలపై గతవారాంతమున వియన్నాలో జరిగిన సమావేశములో కృశ్చేవ్ ప్రెసిడెంట్ కెన్నడీకి సమర్పించిన విన్నపముల సారాంశాన్ని సోవియట్ వార్తాసంస్థ టాస్ గత రాత్రి ప్రచురించింది.

పశ్చిమ దేశాల వార్తాపత్రికల్లో యీ నివేదికలు సక్రమముగా ప్రచురించనందున ప్రకటించవలసి వచ్చిందని టాస్ పేర్కొన్నది. ఈ టాస్ సారాంశాలను యిచట తూర్పుజర్మని వార్తాసంస్థ ప్రకటించింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షానిషేధము సంప్రదింపులకు జెనీవాలో ప్రతిష్టంభన యేర్పడిందని. సోవియట్ తన ఉద్దేశాన్ని సమావేశములోనే వెల్లడించిందని. బ్రిటన్, అమెరికాలలో అణ్వస్త్ర పాటవ పరీక్షా నిషేధ ఒడంబడికను వీలైనంత త్వరలో కుదుర్చుకొనుటకు రష్యా చేయగలిగిందల్లా చేసిందని, ప్రస్తుతము చేయుచున్నదని వార్తాసంస్థ ప్రకటించింది.

ఒడంబడికకున్న అంతరాయాలను అన్నిటినీ తొలగించు ఉద్దేశంతోరష్యా పశ్చిమ దేశాల ప్రతినిధులకు కావలసిన సదుపాయాలిచ్చుటే కాక వారి ప్రతిపాదనల నెన్నిటినో అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందేనని, ప్రపంచమంతచెప్పుటనూ ఏ విధమైనట్టి అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరుగకూడదని రష్యాఒకఒడంబడికను కుదుర్చుకొనుటకు విశ్వప్రయత్నాలుచేయుచున్నదని, అట్టి ఒడంబడిక కాగితరూపంలోనే కాక ఆచరణలో పాటింప బడాలని రష్యా కాంక్షిస్తుందని, అణ్వస్త్ర పాటవీ విషయంలో ఎట్టి మినహాయింపులూ యుండకూడదని సముద్రము భూమి, ఆకాశము యేదీ కూడా ఈ పరీక్షలకు స్థానం కారాదని నివేదికలో యున్నట్లు టాస్ ప్రకటించింది.

యూరోపులో అమెరికా యొక్కగాని, యితర పశ్చిమదేశాల యొక్కగాని ప్రయోజనాలకు భంగం కలిగించుట రష్యా ఉద్దేశంకాదని జర్మనీపై రష్యా కెన్నడీకి సమర్పించిన నివేదికలో పేర్కొబడింది.

ఎట్టి ఆలస్యంలేకుండా శాంతి ఒడంబడిక చేసుకొనుటకు దాని నాధారంగా చేసుకొని పశ్చిమ బెర్లిన్‌ను స్వతంత్ర నగరంగా ప్రకటించుటకు ఒక సమావేశాన్ని యేర్పాటుచేయాలని రష్యా సూచించింది. 6 మాసాలు గడువక ముందే రెండు జర్మన్ రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరుగాలనికూడ రష్యా కోరింది.

అన్ని వర్గాలకు ఆమోద యోగ్యముగా బెర్లిన్ సమస్యా పరిష్కారమగుట ముఖ్యమని రష్యా భావిస్తున్నదనికూడ నివేదికలో పేర్కొబడింది.

ఆటోమాటిక్ గేటు యేర్పాటు

అలంబాగ్ రైల్వే క్రాసింగ్‌వద్ద

లక్నో, జూన్ 11

ఉత్తర రైల్వేకు చెందిన అలంబాగు రైల్వే లెవెల్ క్రాసింగ్‌వద్ద ఆటోమాటిక్ గేటు అమర్చబడిందని యిది మానవశక్తితో పని లేకుండా మీట నొక్కగానే రైలువచ్చినప్పుడు దానంతట అదే తెరుచుకోవటం, తర్వాత మూసుకోవటం జరిగిందట.

ఇందోర్‌లో భారీవర్షం

విద్యుత్తు, టెలిఫోన్ సంబంధాలకు అంతరాయం

ఇందోర్, జూన్ 11

గత సాయంత్రము ఇచట కురిసిన భారీవర్షాలవల్ల విద్యుత్తు సరఫరాకు, టెలిఫోన్ సంబంధాలకు అంతరాయం కలిగింది. సాయంత్రము 5 గంటలకు ప్రారంభమైన భారీవర్షం రాత్రిచాలా ప్రొద్దువరకు తగ్గలేదు. దాదాపు 800 టెలిఫోన్ సంబంధాలు తెగిపోయినవి. నగరములో సగభాగము చీకటిమయమైపోయింది.

విజయాన్ని సాధించినందుకు పట్నాయక్‌కు అభినందనలు

కటక్, జూన్ 11

ఈ నెల 8 వ వారంలో ఒరిస్సాలో సంపూర్ణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పరచబడగలదు. ఒరిస్సా పి. సి. సి. అధ్యక్షులు శ్రీ విజయానంద పట్నాయక్ ఈ నూతన ప్రభుత్వానికి నాయకత్వం వహించగలరు.

ఒరిస్సా శాసనసభ ఎన్నికలలో దీర్ఘకాలానంతరం కాంగ్రెస్ అత్యధిక మెజారిటీని సాధించగల్గింది. ఇప్పటివరకు ప్రకటితమైన స్థానాలలో కాంగ్రెస్ 82 సీట్లను గెలిచింది.

140 స్థానాలుగల ఒరిస్సా శాసన సభలో వివిధ పార్టీల బలాబలాలు ఇలా వున్నాయి:

కాంగ్రెస్ 82, గణతంత్ర పరిషత్ 37, పి. ఎస్. పి. పది, కమ్యూనిస్టులు 8, ఏ పార్టీకి చెందనివారు 5 గురు లోహియా సోషలిస్టు పార్టీ ఒకరు స్వతంత్ర పార్టీ ఒకరు ఇంకా ఒక స్థానం ఫలితం మాత్రమే వెల్లడి కావలసి ఉన్నది.

రద్దు చేయబడిన శాసనసభలో కమ్యూనిస్టు పార్టీ నాయకునిగాఉన్న ప్రాణవాధ్ పట్నాయక్ బసమాలీ పట్నాయక్ కాంగ్రెస్‌చే ఓడింపబడినవాడు.

హరేకృష్ణ మెహతాబ్ ప్రకటన

ఈమధ్య వరకు ఒరిస్సాలో కాంగ్రెస్, గణతంత్ర పరిషత్, మిశ్రమ ప్రభుత్వాన్ని నడిపిన డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ ఒక ప్రకటనలో ఈ మధ్యాంతర ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటువేసిన ప్రజలకు, కాంగ్రెస్ విజయానికి కృషిచేసిన నాయకులకు అభినందనల తెలిపారు. ఇప్పుడు ఒరిస్సాలో కాంగ్రెసు స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి, అభివృద్ధి కార్యక్రమాల అమలుపరచగలదని, ఈఎన్నికల్లో విజయాన్ని సంపాదించిన ఘనత ఒరిస్సా పి.సి.సి. అధ్యక్షులు విజయానందపట్నాయక్‌కు దక్కగలదని పేర్కొన్నారు. వీరి నాయకత్వంలో పరిపాలన సమర్థంగా, లోపరహితంగా కొనసాగగలదని ఆశించారు.

శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి

మద్రాస్, జూన్ 11

ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెస్ మన విజయాన్ని సాధించినందుకు కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఆశయాలు, అది అనుసరించే విధానాలపట్ల ప్రజలు తమ విశ్వాసాన్ని ప్రకటించినందుకు ఆనందాన్ని ప్రకటిస్తూ దీర్ఘకాలం తర్వాత ఒరిస్సా శాసనసభలో కాంగ్రెస్ ఖచ్చితమైన మెజారిటీని సంపాదించగలిగిందని అన్నారు. ఈ విజయాన్ని సాధించిన ఘనత ఒరిస్సా పి. సి. సి.కి దక్కగలదని అన్నారు.

బస్సు - లారీ ఢీకొని ముగ్గురి మృతి

తిరువిశాపల్లి, జూన్ 11

తిరుచీ-మద్రాస్ ట్రంక్ రోడ్డుపై నీరువాచూర్ సమీపంలో ఒక లారీ మరియు బస్సు ఢీకొనడంతో ముగ్గురు చనిపోయారు, ఎనిమిది మంది గాయపడినారు.

కేరళ పి. సి. సి. అధ్యక్షులుగా తిరిగి నాయర్ ఎన్నిక

ఎర్నాకులం, జూన్ 11

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగ శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ నేడు తిరిగి ఎన్నుకోబడినారు. తీవ్రముగా జరిగిన యీ అధ్యక్ష పోటీలో శ్రీ నాయర్‌కు 82 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి శ్రీ మొయిదు మౌల్వికి 70 ఓట్లు వచ్చాయి. వీరు యిద్దరూ మలబార్‌కు చెందిన అగ్రనాయకులే. నూతనముగా ఎన్నుకోబడిన 154 గురు పి.సి.సి. సభ్యులలో ఒక్కరుతప్ప అందరూ యీ ఎన్నికలో పాల్గొన్నారు. ఒక్క ఓటు మాత్రం చెల్లలేదు.

చత్రపూర్ నుండి లోక సభకు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

కటక్, జూన్ 11

ఒరిస్సా చత్రపూర్ పార్లమెంటరీ నియోజకవర్గంఉపఎన్నికలో శ్రీ అనంత త్రిపాఠి కర్మ(శాం) లోకసభకుఎన్నికైనారు. స్వతంత్ర పార్లమెంటుసభ్యుడు శ్రీ పట్నాయక్ మరణంవల్ల యీ ఉపఎన్నిక జరిగింది. శ్రీ కర్మ కైత్రిపాఠిక పోటీలో గణతంత్ర పరిషత్తు అభ్యర్థికన్నా 50 వేల ఓట్ల మెజారిటీతో నెగ్గారు. మూడవ అభ్యర్థి డిపాజిట్ కోల్పోయాడు.

ఆస్ట్రేలియాలో వధువుల కొరత

యువకుల అగచాట్లు

సిడ్నీ, జూన్ 11

ఆస్ట్రేలియాలో వధువుల కొరత బాగా యేర్పడ్డ కారణాన వేలాది యువకులకు వివాహాలుచేసుకొనే అవకాశాలు కనుచూపు మేరలో లేనందున వారంతా ఆజన్మ బ్రహ్మచారులుగా వుండవలసిన పరిస్థితియేర్పడింది. ఆస్ట్రేలియాలో స్త్రీల జనాభాకన్నా పురుషులదే యెక్కువ కావటంవల్ల యిటీవల ఈయిబ్బంది మిక్కుటమైనదని తెలుస్తున్నది దీనివల్ల పరాయి దేశాలకు చెందిన వధువుల దయకొరకు ఈదేశ యువకులు యెదురు చూడవలసి వస్తున్నదట. (నేషెన్)

బన్సీలాల్ పేటలో మేయర్ శిబిరము

పద్ధతి ఉత్తమమైందని శిబిరము నారంభిస్తూ శ్రీ మాడపాటి ప్రశంస

హైద్రాబాద్, జూన్ 11

మురికిపేటలలో మాసమున కొక పర్యాయం మేయరు శిబిరము నేర్పాటు చేయు పద్ధతి ఉత్తమమైందని ఆంధ్రప్రదేశ్ శాసనమండల్ని అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రశంసించారు.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాదు డివిజన్ బన్సీలాల్ పేట గుడిసెల కాలనీలో నేడు మేయర్ శిబిరాన్ని ప్రారంభిస్తూ యీ పద్ధతివల్ల శిబిరము యేర్పాటు చేయబడిన ప్రాంత ప్రజలు తమ కష్టనిష్ఠురాలను, అవసరాలను మేయర్‌కు, మున్సిపల్ అధికారులకు నివేదించి వీలైన సౌకర్యాలను పొందుటకు తగు అవకాశం లభిస్తుందని, యిట్టి శిబిరాలవల్ల బీద ప్రజల గోడు వినేవారె లేరను వాదనకు ఆస్కారముండదని శ్రీ హనుమంతరావు అన్నారు.

జంట నగరాలలో పారిశుద్ధ్యమును కల్గించుటలో కార్పొరేషన్ నిర్వహిస్తున్న పనులనుకూడ ఆయన ప్రశంసించారు. నగరాభివృద్ధికి రూపొందించబడిన పథకాలలో ప్రజలు కార్పొరేషన్‌తో సహకరించాలని ఆయన కోరారు.

మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ మాట్లాడుచూ శిబిర నిర్వహణవల్ల కార్పొరేషన్ అధికారులు, తదితర సిబ్బంది కలిసి పని చేయు అవకాశం కల్గుచున్నదని. ఒక రోజు పూర్తిగా మురికిపేటల పారిశుద్ధ్యమునకు కార్పొరేషన్ సిబ్బంది వెచ్చిస్తున్నదని, మురికిపేటలవారుకూడ ముందుకువచ్చి తమ బస్తీలను శుభ్రపరచుకొనుటకు యిది అవకాశము కల్పిస్తుందని అన్నారు.

మొదటి మేయర్ శిబిరము మల్లేపల్లిలోని అఫ్జల్ సాగర్‌లో నిర్వహింపబడింది.

నేటి శిబిర ప్రారంభోత్సవమునకు సికింద్రాబాద్ డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అన్నం విశ్వనాథ్‌రావు అధ్యక్షత వహించారు. మేయర్ శిబిరాల పద్ధతిని ప్రారంభించినందుకు శ్రీ దుసాజ్‌ను మాజీ మేయర్ శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం అభినందించారు.

మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ ఎమ్. ఆర్. శ్యాంరావు, సికింద్రాబాద్ మాజీ మేయర్ శ్రీ రంగపాండు గారలు కూడ యీ సందర్భమున ఉపన్యసించారు.

పాలను ఉచితంగా పంచుట, బీద పిల్లల వైద్య పరీక్ష, స్థానిక సమస్యలను ప్రజలు మేయర్ చర్చించుటతో శిబిరం ముగిసింది. అంత్యమున చలన చిత్రం ప్రదర్శింపబడింది.

శిబిరమును ప్రారంభించుటకు పూర్వం 1500 మంది నివసించు 800 గుడిసెలను శ్రీ మాడపాటి మేయర్, తదితర కార్పొరేషన్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

జాతీయ సమైక్యతా సంఘ సూచనలు

ముస్లిం కన్వెన్షన్ అంగీకృతి

న్యూఢిల్లీ, జూన్ 11

రాజధానిలో నిన్న ప్రారంభింపబడిన రెండులోజుల ముస్లిం కన్వెన్షన్ నేటి ఉదయపు సమావేశంలో కాంగ్రెస్ జాతీయ సమైక్యతా సంఘ సూచనలను బలపరచింది.

జాతీయ సమైక్యతను సాధించు నిమిత్తం చర్చలు జరిపేందుకై మతరహిత పార్టీల సమావేశాన్ని యేర్పాటు చేయాలని. జాతీయ సమైక్యతా కార్యక్రమంలో మార్గదర్శకత్వం వహించుటకు ఒకబోర్డునునిర్మించాలని ప్రధాని శ్రీ నెహ్రూను అభ్యర్థించుటకు రహస్య సమావేశంలో ఒక తీర్మానం ముసాయిదా తయారు చేయబడింది. ఈ ముసాయిదా తీర్మానమునుగూర్చి మాట్లాడుచు పలువురు వక్తలు దేశంలోని మతపాతిక సంస్థల పాత్రను విమర్శించారు. ముసాయిదా తీర్మాన ప్రకారం హిందూ, మహమ్మదీయులు కుల, మత తత్వాలకు వ్యతిరేకులే, కొందరు స్వార్థపరులు అవుడపుడు దేశశాంతికి భంగం కలిగిస్తున్నారట.

ఉర్దూ అభివృద్ధికి తగు యేర్పాట్లు చేయాలని, ఏదైనా ఒకసరిదైనగవోట ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని తీర్మానంలో కోరబడింది.

ఆంగ్ల దినపత్రిక సంకల్పం

దేశంలో జాతీయ సమైక్యతను, మతరహిత తత్వాన్ని నిలుపుటకు ఒక ఆంగ్ల దిన పత్రికను నడుపాలని కన్వెన్షన్ నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకై ఒక పథకాన్ని తయారు చేయు బాధ్యత మౌలానా హఫీజుర్‌రహమాన్ ఎమ్.పి.కి అప్పజెప్పబడింది. ఈ పత్రిక వర్గలక్యతకు, మత రహితత్వానికి, జాతీయ సమైక్యతకు, దేశములోని మహమ్మదీయుల భావాలను ప్రకటించుటకు కృషిచేస్తుందట.

రోడ్డు రవాణా అభివృద్ధి పైనే దేశ భవిష్యత్తు

మోటార్ ట్రాన్స్పోర్ట్ ఆపరేటర్ల ఫెడరేషన్ అధ్యక్షుని వివరణ

బొంబాయి, జూన్ 11

రోడ్డు రవాణాను అన్ని విధాలా అభివృద్ధి పరచడంపైనే దేశభవిష్యత్ అభివృద్ధి ఆధారపడి ఉన్నదని బొంబాయి మోటార్ ట్రాన్స్పోర్టు ఆపరేటర్ల ఫెడరేషన్ అధ్యక్షులు ఇం.దవదన్ ఓజా ఎం. ఎల్. ఏ. పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎస్టిమేట్ కమిటి సభ్యుల గౌరవార్థం ఫెడరేషన్ ఇచ్చిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ ఓజా దురదృష్టవశాత్తు భారతదేశములో రోడ్డు రవాణాపై పన్నుల భారం అధికంగా పడుతున్నదని అన్నారు పైగా స్పేర్ పార్టులకొరత వల్ల ట్రాన్స్పోర్టుఆపరేటర్లు తీవ్రమైన ఇబ్బందుల

చేనేత సంఘాల విలీనీకరణ వివాదం:

తెలంగాణా సంఘం కృషిలో మూడోవంతు మాత్రమే ఆంధ్ర సంఘం కృషి

వివాదం వెనుక స్వార్థ పరత్వాన్ని సందేహించాల్సి వస్తున్నదని సలహా సంఘ సభ్యుని ప్రకటన

హైదరాబాద్, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ చేనేత సలహా సమితి సభ్యులు శ్రీ వంతం పాపయ్య యిలా వ్రాస్తున్నారు:

ఆంధ్ర తెలంగాణా కేంద్ర చేనేత సహకారసంఘముల విలీనీకరణగూర్చి కొందరు ఆంధ్రప్రాంత హ్యాండ్లూమ్ అడ్వైజరీబోర్డు సభ్యులు 22-5-61 తేదీన తిరుమలలో జరిగిన మీటింగులో వాక్ అవుట్ చేసిపత్రికలలో వేరేవిధములైన ప్రకటనలుగావించినారు. అచ్చట నాముందు జరిగిన ఈవిషయమును గురించి రెండు కేంద్రసంఘముల విలీనీకరణ గూర్చి నాఅభిప్రాయమును తెలుపుతున్నాను:

ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన తర్వాత అన్ని కేంద్రసంఘాలు ఒకటి కావలయుననే ప్రభుత్వ పాలసీ ప్రకారము ఆంధ్రప్రాంత కేంద్రసంఘం విలీనీకరణకు ఆంధ్రప్రాంతీయులు త్వరగానే అంగీకరించినారు. ప్రథమములో తెలంగాణా కేంద్రసంఘము మాత్రము కొంత సందేహించినప్పటికీ సంఘాల నిర్వహణలో తర్వాత జరిగిన కొన్ని మార్పులవల్ల తెలంగాణా కేంద్రసంఘంకూడ విలీనీకరణకుతీర్మానించినది. ఉభయసంస్థలను పరిశీలించి విలీనీకరణ పథకము రూపొందించుటకు సహకారశాఖవారు ఒక ఆఫీసరును నియమించినారు. వారు ఒక రిపోర్టు కూడా యిచ్చినారు. ఆంధ్రప్రాంతీయులు సంఘాధికారులుగా యుండి రాయలసీమవారిని పెట్టిన కష్టనష్టాలకు, రాయలసీమవారు తెలంగాణా వారితో కలిస్తే కేంద్ర సంస్థపై తమ ఆధిపత్యముండదనే భయముతో కొందరు ఇప్పుడు విలీనీకరణకువ్యతిరేకతను ప్రచారంచేస్తున్నట్లు అనుమానించవలసి వస్తున్నది. ఇటువంటి పరిస్థితిలో ప్రాంతీయశేదాలు పురికొల్పడం, పరిశ్రమకే పెద్ద ముప్పుగా పరిగణింపవచ్చును.

ఎప్పటికప్పుడు మారుతున్న ఈఅభిప్రాయములనుగమనించి ప్రభుత్వము యీ విలీనీకరణ విషయమును స్టేట్ అడ్వయిజరీ బోర్డుకు, అప్పగించినది.

తిరుపతి మీటింగ్‌లో జరిగినది

ఈ విషయము 5-5-61న, స్టేట్ హ్యాండ్లూమ్ అడ్వైజరీ బోర్డులో చర్చకు వచ్చినది. విలీనీకరణ అక్కర లేదనీ, ఏసభ్యుడుకూడ ఆసమావేశములో తమఅభిప్రాయమును వెలిబుచ్చలేదు. కొందరు మెంబర్లు మాత్రము ఇందుకు ఒక అనుభవజ్ఞుల కమిటీని వేయవలసినదిగా, కోరినారు. వాక్ అవుటుచేసినవారు రెండుసంస్థల ఆర్థిక పరిస్థితులు పరిశీలించాలన్నారు. అయితే విలీనీకరణకుఅనుకూలతవుండితర్వాత జరుగవలసినదానికి కమిటీలు గాని, పరిశీలనలుగానికావలసివుంటుందని చైర్మన్ గారు మీటింగ్‌లో విశదీకరించి, బోర్డు విలీనీకరణకు అనుకూలతవున్నట్లు ప్రకటించినారు. తరువాత పర్గాడ కోటయ్యగారితో సహా నలుగురు సంతకములు చేసిన ఒక నోటు చైర్మన్‌గారికి యివ్వడం జరిగినది. అదికూడ తీర్మానములలో పొందుపర్చుటకు కార్యదర్శిగారికి తెలుపబడినది. మిగతా విషయములకుతరువాత మీటింగ్‌లో చర్చించుటకు వాయిదా వేసినారు.

అదేప్రకారము తిరుపతి మీటింగ్‌లో గత మీటింగు తీర్మానముల ధృవీకరణసందర్భములో, తీర్మానములలో మా అభిప్రాయములు పూర్తిగా వ్రాయబడలేదని అవి యిప్పుడు వ్రాయాలని, అంతకుముందు సరిగా యున్నవని అంగీకరించిన శ్రీ వీరభద్రరావుగారితోసహా మరిముగ్గురు పట్టుపట్టినారు. అభిప్రాయమును చదువుకొని ప్రతిసభ్యుడు తమఅభిప్రాయములు సరిగానె వ్రాయబడినవన్నట్లు అంగీకరించినారు. తరువాత శ్రీ కోటయ్య మొదలగువారి అభిప్రాయములు, వైపుతో యిచ్చిన దాని ప్రకారం పొందుపర్చబడివున్నదానిని, తిరిగి యిప్పుడు సవరణగా చెప్పే అభిప్రాయము వ్రాయుటకు వీలుకాదని చైర్మన్‌గారు త్రోసిపుచ్చినారు. దీనిపై వీరు ఇంకా కొన్ని తర్జన భర్జనలు జరిపి, పాయింటు ఆఫ్ ఆర్డర్ పేరున వాక్ అవుటు చేసినారు. ఇది మొన్నటితిరుపతిసమావేశములో జరిగిన యథార్థ సంగతి.

తెలంగాణా సంఘం నష్టం మీద లేదు

విలీనీకరణ జరిగినచో యింతపెద్ద ఎత్తునగల వ్యాపార కార్యకలాపముల పరిపాలనా, నిర్వహణలో నిక్కులు వుండగలవను, ఏవో సాకులు కారణములు వారు చూపించుటలో గల అభిప్రాయమేమి? తరువాత ఆంధ్ర సంఘ ఆర్థిక స్థితి బలముగా వుండగా తెలంగాణా సంఘము 11లక్షలునష్టములోవున్నదన్నవిషయములో విచారించినచో తెలంగాణా కేంద్రసంఘమునకు యీనష్టము వచ్చినట్లు ప్రకటించడము శుద్ధపొరపాటు. వాస్తవంగా చూచిన 1952 వరకు యీ సంఘమువకు రు. 8.50 లక్షల నికర లాభాయము వచ్చినది. కాని, నూలుపై డీకంట్రోలు తర్వాత దేశమంతటి సంఘములకు మరి వ్యాపారస్థులకు వచ్చినట్లు దీనికికూడ కొంత నష్టము వచ్చినది. కాని మొదటినుంచి ఈసంస్థ నష్టములో వున్నదని మరియు పూర్వము యిటువంటి నాయకుల ద్వారానే కొన్నిపత్రికలలో తెలంగాణా కేంద్రసంఘము ఎత్తివేయవలయునని రిజర్వుబ్యాంకువారు అభిప్రాయమిచ్చినట్లు ప్రభుత్వము ఆలోచనలో యున్నట్లు ప్రకటించినారు. అది శుద్ధ శుష్క ప్రచారముమాత్రమే. ఈమధ్యనే ప్రభుత్వము 8న్నర లక్షల షేర్సు ధనము యీ కేంద్రములో పెట్టినది, ఒకవేళ దివాలాపరిస్థితి గనుకవుంటే యింతడబ్బు ప్రభుత్వము వాటాగా ఎందుకుపెడుతుందో ప్రకటించినవారు గుర్తించుట అవసరము.

ఆంధ్రసంఘం వ్యవహారాలు

ఆంధ్ర కేంద్ర సంఘము వ్యాపారములు ఆర్థిక పరిస్థితులు గూడ ప్రజల దృష్టికి తెచ్చుటమంచిది. ఈకేంద్రము గుడ్డ వ్యాపారము 70 లక్షలవరకు యారన్ వ్యాపారము 1కోటి వరకు ప్రతిసం॥ చేస్తున్నది. వ్యాపారములో యారన్‌కు గుడ్డకు కూటికి 6శాతం లాభం తీస్తున్నారు. యిందులో ముఖ్యముగా గమనించవలసినది యారన్‌పై రాబడే లాభము అదే పెద్దఎత్తున రాబడే లాభము. యారన్‌పై నూటికి 6శాతంలాభము వేయుట వల్ల చెప్పరానంతధరఎక్కువభాగలదు యీధరల హెచ్చుగూర్చి ప్రాథమిక సంఘాలవారు, కేంద్రము బోర్డు మొదలుకొని, మంత్రులు, ముఖ్యమంత్రివరకు మొరపెట్టుకున్నారు. కాని యీనాయకులు సహకారశాఖవారలను గుప్పిట్లోవుంచుకొని కేంద్ర సంఘములో తప్ప వేరేమార్కెట్టులో ఖరీదుచేయకూడదనేనిర్బంధముకల్గించి ఒకవేళ ఖరీదుచేస్తే, 8బేటుఆపించుతామంటూ బెదిరించితే, విధిలేక ప్రాథమిక సంఘములుఖరీదుచేస్తూ దివాలా తీసిన సంఘాలు ఎన్నోఉన్నవి.

యారన్ లాభము, గ్రాంట్లు కనుక తీసివేస్తే ప్రతి సంవత్సరము నాలుగు నుండి 5 లక్షల వరకు నష్టము సంభవించేది. ఆ ప్రకారం గ్రాంట్లు తెలంగాణా సంఘమునకు కూడా యిస్తే ప్రతి సంవత్సరం ఈ సంఘమునకు 3 నుండి 4 లక్షల రూపాయల లాభముండేది.

ఆంధ్ర ప్రాంత సంఘములో వస్త్రములస్టాకు, ప్రతి సంవత్సరం జూన్ అంతమున 45 లక్షలవరకు వుంటుంది. అందులో 10 లక్షల వరకు అమ్మకముగాని సరుకులున్నవి. అట్టి సరుకులు యీ నాయకుల వత్తిడివల్లనే ఖరీదు చేసినవన్నట్లు తెలుస్తున్నది. యిప్పుడు ఆ సరుకు అమ్మచూచితే ఏమీ విలువ రానట్లు తేలుచున్నది. ఇట్లు కూడ 10 లక్షల నష్టమువచ్చును. కోటి రూపాయల పెట్టుబడితో వీరలు చేసే వ్యాపారము తెలంగాణా కేంద్ర సంఘ వ్యాపారముతో పోల్చితే వారు 1/3 భాగములో యున్నారు.

విలీనీకరణ విమ్మట వ్యాపార సౌలభ్యమునకు, జోన్ వైజుగా ప్రాంతములు విభజించి వ్యాపార నిర్వహణ చేయుట మొదలగు అవకాశములెన్నిటినో కల్పించుకొను, వీలు వసతులు వున్నప్పటికీ, విలీనముతో వ్యాపార సౌకర్యము వుండదనుట హాస్యాస్పదము. ఈ విధమైన వాదన ఏదో ఒక విధమైన, స్వలాభ చింతనతో చేయుచున్నట్లు సందేహము రాకమానదు.

ఆంధ్రప్రదేశ్ స్థాపనానంతరము ప్రభుత్వ లక్ష్యముగా పెట్టుకోబడిన అన్ని సంస్థల విలీనీకరణ, నాటి కార్యకలాపములకు మరియు ప్రభుత్వ పరిపాలన సులువుగా వుండగలదను, సామాన్య అభిప్రాయమునే తెలంగాణా ప్రాంతీయులు బలపర్చుచూ విలీనీకరణకు అంగీకరిస్తున్నారు.

తెలంగాణాలోసుమారుదశాబ్దమునకు పైగా చేనేత రంగములో కృషిచేయుచున్న చేనేత ప్రముఖులు, చేనేత పరిశ్రమమరియుపారిశ్రామికులుఉన్నతికై పాటుపడి, పరిశ్రమించి నిస్వార్థముతో, నిరంతర కృషితో నూటికి 95 వంతున పారిశ్రామికులను సహకార రంగములో చేర్చించి సంఘములు స్థాపించినారు.

ప్రభుత్వముహారు కూడ, ఈ రెండు కేంద్ర సంఘముల ఆర్థిక వ్యాపార ప్రాథమిక సంఘముల సభ్యుల సంఖ్యతో కూడుకొన్న, వాస్తవ పరిస్థితులు ప్రకటించగలరని కోరుచున్నాను."

యువజన సర్వోదయ మండలి

ఉంగుటూరు, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ యువజన సర్వోదయ మండలి పశ్చిమ గోదావరిజిల్లా ఉంగుటూరులో గత ఏప్రిల్ నెలలో 13 వ అఖిల భారత సర్వోదయసమ్మేళనానంతరము యేర్పాటు చేయబడినది. సర్వోదయ సిద్ధాంతములను ఆంధ్రప్రదేశ్‌లో శీఘ్రగతిని వెంపొందింప వలసిన అవసరమెంతో ఉన్నది. కావున ఈ సంస్థ చాల ప్రయోజనకరమయినది కాగలదు. ఇట్టి కార్యక్రమములను యువకులే దీక్షతో నిర్వహించగలరు. నేటివరకు యువకులను నడిపించగలుగు సర్వోదయ కార్యక్రమ సంస్థ మనకులేదు. కావలసిన మార్గదర్శకత్వము మనకు లభింపలేదు. కావున అట్టి మార్గదర్శకమగు సంస్థ లేకపోయినట్లయితే సర్వోదయ కార్యక్రమము కుంటుపడక తప్పదు.

ప్రస్తుత అవసరాన్నిబట్టి సాటిలేని సర్వోదయ సిద్ధాంతాలను ప్రచారము చేసి కార్యాచరణలోనికి తీసుకొని వచ్చుటకై ఒక తాత్కాలిక అత్యవసర కార్యవర్గమును అప్పటికి హాజరయిన సభ్యులతో యేర్పరచబడినది. మనము దీనిలో క్రమముగా కార్యదీక్ష, సమర్థతగల వ్యక్తులనుచేర్చి, విస్తరింపచేసి గట్టిపరచుకొనవచ్చును.

మహాత్మాగాంధీ, ఆచార్య వినోబాభావే గారలు సిద్ధాంతీకరించిన సర్వోదయ ఆశయాలను ప్రజలలో ప్రచారము గావించి నవీన పరిస్థితులకు తగిన విధముగా ప్రజల ఆశయాలను అమలుగావించుట కవసరమయిన సాధన సదుపాయాలను కనుగొనుటకు ఈ యువజన సర్వోదయమండలి లక్ష్యముగా కలిగియున్నది.

ఇట్టి కార్యభారమును వహింపవలసిన సమయములో ఈ సిద్ధాంతాలపట్ల సానుభూతిగల యువజనులూ, యువక సర్వోదయ కార్యకర్తలూ ముందుకు వచ్చి ఈ కార్యక్రమములో చేరి, దీక్షతో పనిచేసి ఈకార్యక్రమమును జయప్రదము గావింపవలసిందిగా కోరబడుచున్నది.

ఈ సందర్భములో ఆంధ్రప్రదేశ్ యువజన సర్వోదయ మండలి తరపున త్వరలో ఒక సమావేశమును ఒక రూపొందించబడిన ప్రణాళికను ఆచరణలోనికి తెచ్చుటకయి ఏర్పాటుచేయబడగలదు.

ఆదిలాబాదులో సహకార నూలుమిల్లు

సన్నాహకుల సమావేశ నిర్ణయాలు

ఆదిలాబాదు, జూన్ 11

ఇటీవల యిక్కడ కలెక్టర్ జి. డి. ఖురేషీ అధ్యక్షతన జరిగిన సహకార నూలు మిల్లు సన్నాహకుల సమావేశంలో రూ. 20 లక్షలు యీ జిల్లాలోని పత్తిఉత్పత్తిదార్లు, తదితరులనుంచి వాటాల రూపంలో వసూలు చేసిన మీదట మిల్లును యేర్పాటుచేసే విషయం ఆలోచించుటకు సభ్యులు నిర్ణయం తీసుకొన్నారు కలెక్టరు ఖురేషీ మిల్లులు నెలకొల్పవలసిన ఆవశ్యకతను గురించి వివరించి 11 మంది సభ్యులు గల ఒక ఉపసంఘాన్ని నియమించ వలసిందని సమావేశంలో సూచించారు.

ఆదిలాబాదు సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రార్ యీ మిల్లు తెలంగాణాలోని 9 జిల్లాలకు ఉపయోగపడునట్లు చేయవచ్చునన్నారు. జూలై మొదటి వారంలో జరిగే యీ సమావేశానికి హాజరుకావలసిందని తెలంగాణా ప్రాంతానికి చెందిన జిల్లా పరిషత్తుల అధ్యక్షులకు ఆహ్వానాలు పంపాలనిదానివల్ల ప్రయోజనం ఉండగలదని కలెక్టరు అన్నారు.

సమావేశానికి రమ్మని లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌ను పిలవటం బాగుంటుందని మిల్లు ప్రధాన సన్నాహకుడు శ్రీ శ్రీహరి, తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

ఆదిలాబాదులో ముందు రూ. 5 లక్షలు షేరుధనం వసూలు చేసిన మీదట మిల్లు వాటాల మూలధనము వసూలుచేయుటకు ప్రత్యేకోద్యోగిని నియమించవలసిందని కోరుటకు సమావేశంలోనిశ్చయించబడినది.

ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులలో ఆరిఫ్‌ఖాన్, ఎం. ఎల్. సి; ఆదిలాబాదు మున్సిపల్ చైర్మన్, శ్రీరాములు, అధికారులు అనధికారులు కలరు.

పాచి, చిలుము, బూజు, పుట్టగొడుగుల నుంచి బలవర్ధక ఆహారం

వాషింగ్టన్, జూన్ 11

ఎందుకూ పనికి రానివిగా కనుపించే బూజు, పాచి, చిలుము, పుట్టకొక్కులు వగైరా ఫంగస్ జాతులనుంచి ఆహారం తయారు చేసుకోగల రోజు రావచ్చును.

ఓహైయో యూనివర్సిటీ మైకాలజిస్టు డాక్టర్ విలియం. డి గ్రే ఈ అభిప్రాయం వెల్లడించినాడు. ఈయన ప్రస్తుతం ఈ రకమైన పరిశోధనలో నిమగ్నులై ఉన్నారు. ఈ నిరుపయోగ పదార్థాలనుంచి చౌకగా ఆహారం విరివిగా లభించే మార్గం అన్వేషించటం ఆయన ప్రయోగాల లక్ష్యం. బూజు (మోల్డు) పాచి (విల్డ్యూస్), చిలుము-తుప్పు (రస్ట్), మసి (స్మట్స్), (పుట్టకొక్కులు) (మష్రూమ్స్), కుక్క గొడుగులు (టాడ్‌స్టూల్స్) వగైరాలు ఫంగస్ జాతి కిందికి వస్తాయి.

"ఈనాడు ముఖ్యంగా కావలసింది మాంసకృత్తులు. ప్రపంచంలో పిండి పదార్థాలకేమీ తక్కువలేదు. సమృద్ధిగా ఉన్నవి. మాంసకృత్తులు మాత్రం హానాటికి బాగా కొరవడిపోతున్నవి. పెరుగుతున్న నాభాకు చాలినంతగా మాంసకృత్తు లభింపజేయగల శక్తిని ప్రపంచం కోలుపోతున్నది. కనుక వీటిదేవ్యసమస్య" అని డాక్టరు గ్రే తెలిపాడు.

తన లేబరేటరీలో డా॥ గ్రే కొంత మంది పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులతో కలిసి వివిధ రకాల ఫంగస్‌ను సృష్టించారు. పిండి పదార్థాలను మాంసకృత్తులుగామార్చే సూక్ష్మాంగ జీవులను ఉపయోగించి మరీ పని చేశారు.

"ఇప్పుడుమేము బూజునుఉపయోగిస్తున్నాము. ఇది త్వరగా పెరుగుతుంది. త్వరగా పెరగటమే కావాలి. సుమారు ఆరుపౌనుల పంచదార తీసుకొని అందులో కొద్దిగా చౌకబారు ఖనిజ లవణాలూ నీరూ కలిపితే నాలుగురోజుల్లో బూజుపెరుగుతుంది. ఇట్లా పెరిగే ఈ ఫంగైలో ఒకపౌను మాంసకృత్తులు లభిస్తవి" అని డాక్టర్ గ్రే వివరించారు. అయితే ఈ ఫంగైలో వేలరకాలున్నాయి. వాటిలో ఏది శీఘ్రతరంగా పెరుగుతుందో తెలుసుకోవటం ఇప్పుడు వీరి ప్రయోగాల లక్ష్యమట.

మామూలు మాంసంలో 22శాతం మాంసకృత్తులుంటే ఈ ఫంగైలో 32 శాతం మాంసకృత్తులులభిస్తాయి. ఐతే అంతమాత్రం చేత అందరూ కూర్చుని బూజు, పాచి తినాలని డా॥ గ్రే చెప్పటం లేదు.

"జనాభా పెరిగిపోయినప్పుడు ఈ పరిస్థితి ఏర్పడవచ్చును. ప్రస్తుతానికి వీటిని పశువులకు బలవర్ధకమైన ఆహారంగా ఉపయోగించుకుని తృప్తిపడవచ్చును" అని డా॥ గ్రేసలహాఇచ్చాడు.

శాస్త్రరీత్యా, పశువులద్వారా మాంసపు మాంసకృత్తుల ఉత్పత్తి చాల అసమర్థంగా జరిగేపని. ఉదాహరణకు ఒక ఎకరాలో 3,800 పౌనుల మొక్కజొన్నలు పండిస్తే అందులో 2,100 పౌనుల పిండి పదార్థాలు సుమారు 261పౌనులుమాంసకృత్తులుఉంటాయి. ఈ మేత పెట్టి పెంచిన గొడ్లల్లో 79 పౌనుల మాంసకృత్తులు మాత్రమే లభిస్తాయి.

ఈ ఎకరం నేలలో పండిన ధాన్యాన్ని కనుక ఫంగైకి ఉపయోగపెడితే వచ్చే ఫంగల్ ధాతు పదార్థములో 660 పౌనుల మాంసకృత్తులు లభిస్తాయని ఆయన చెప్పారు. ఇది మేతగా పెడితే 200 పౌనుల మాంసపు మాంస కృత్తులను ప్రతిఫలంగా రాబట్ట వచ్చును. మాంసకృత్తుల కొరత కాలంలో దీనినే (ఫంగస్) మానవులకు ఆహారంగా వినియోగించవచ్చునని ఆయన అంటున్నారు.

కొన్ని రకాల రంపపు పొట్టును మాంసకృత్తులుగా మార్చే ఫంగస్ కూడా ఉన్నదని ఆయన చెప్పారు. కొయ్యనుంచి మాంసకృత్తులను ఎక్కువగా తయారు చేయటానికి తోడ్పడే ఫంగస్ ఏదో కనిపెట్టటానికి ఆయన కృషిచేస్తున్నారు. ఈ ప్రయోగంలో చాల నీరుకూడా ఉపయోగిస్తున్నారు, ఈ ఫంగస్ ఉప్పునీటిలోనూ, మంచి నీటిలోనూ పెరుగుతూందని తేలింది. అట్లాంటిక్ సముద్ర జలంనుంచి తయారు చేసిన ఫంగస్‌లో 30శాతం అచనముగా మాంసకృత్తులు ఉన్నవి.

సముద్ర జలానికి కరువులేదు కాబట్టి ముఖ్యంగా మంచినీటి కొరత, మాంసకృత్తుల కొరత ఉన్న దేశాలకు ఇది ఉపయోగంగా కనపడుతున్నది.

డా॥ గ్రేతో కలిసి ఈప్రయోగం చేస్తున్న వారిలో భారతీయులు, పాట్రిక్ పింటో (దక్షిణ బొంబాయి) ఎస్.జి. పథక్ (పూనా), మహమ్మద్ ట. అబూల్ (ఈజిప్టు) ఉన్నారు.

ఆంధ్ర మహేంద్రి మహాజనసభ

తాడేపల్లిగూడెం, జూన్ 11

పశ్చిమ గోదావరిజిల్లా మహేంద్రి సంఘ మహాజనసభ జొరిగే వెంకన్నగారి అధ్యక్షతను సంఘభవన కార్యాలయములో ఈమధ్య జరుపబడినది.

ఈసభకు సుమారు అయిదువందల మంది పెదురుబట్టలు అల్లిక పారిశ్రామిక కార్మికులు హాజరు అయినారు. శ్రీ జొరిగే అప్పారావుగారు శాసన సభ్యులయిన శ్రీ చింతలపాటి శ్రీరామచంద్రి వరప్రసాదమూర్తి రాజు గారు సర్వోదయ పురములో అఖిల భారత సర్వోదయ సమ్మేళనమహాసభలు దిగ్విజయముగా జరిపించునందులకు జిల్లా మహేంద్రి సంఘం తరపున వారికి అభినందనలు తెలుపుతూ ఉపన్యసించిరి.

శ్రీ శిరిగిరి వెంకటేశ్వర రావు గారు ఈ పెదురు అల్లిక పారిశ్రామికులు యెక్కువ అభివృద్ధికి తీసుకరావలెనని చైనా, జపాను, రష్యా మొదలగు ఇతర దేశాలవారి పనితనంలో ఎక్కువగా నైపుణ్యముతో వస్తువులుతయారు చేస్తుండవలెననీ, పారిశ్రామికుల కష్టసుఖముల గురించి ఉపన్యసించిరి.

శ్రీ జొరిగే భీమేశ్వరరావు గారు మహేంద్రి సంఘంలో చదువుకొన్న యువకులకు ఉద్యోగములు దొరకక బాధపడుచున్న వారిని గురించియు, చదువుచున్న విద్యార్థులు స్కాలర్‌షిప్పులు లేక పడుచున్న బాధల గురించియు ఉపన్యసించిరి.

శ్రీ సందా సుబ్బారావుగారు గత 8 సంవత్సరముల పూర్వము మహేంద్రి సంఘము వారు పడిన కష్ట సుఖములు యిప్పుడుపడుచున్న యిబ్బందులు గురించియు, మన కార్మికుల స్థితిగతుల గురించియు, మన సంఘ కార్మికులకు ప్రభుత్వంవారు తగుసహాయము చేయవలెనని మన పారిశ్రామికులకు కావలసిన వెదురు వగయిరా సప్లయి చేయుటలో ప్రభుత్వం పూనుకోవలెనని, సంఘ భవనమునకువచ్చు ఆదాయ వ్యయముల గురించి ఉపన్యసించిరి. జనాభ్యర్థులు యీ సభవారు ఏకగ్రీవముగా ఆమోదించిరి.

ప్రత్యేక ఆహూతులయిన ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు సభ్యులయిన శ్రీ సందా నరసింహమూర్తి గారు మహేంద్రులకు కావలసినటువంటిపచ్చి వెదురును మూడుమాసముల వరకు నరకకూడదు అని ప్రభుత్వము జారిచేసనిన ఉత్తరువువలన కొన్ని వేల పేదకుటుంబాలకు కలుగుచున్న బాధను గురించి వివరించి, బీదప్రజల అభివృద్ధిని ప్రభుత్వం కాంక్షించినట్లయితే వెంటనే ప్రభుత్వం జారిచేసిన పై ఉత్తర్వును ఉపసంహరించుకోవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య గారిని కోరారు.

ఖమ్మంజిల్లా రాజకీయ మహాసభలు

19న వైరాలో; జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి విజ్ఞప్తి

ఖమ్మం, జూన్ 11

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ రాజకీయ మహాసభలు, యీనెల 19 వ తేదీన వైరాలో జరుగనున్న విషయాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ హిరాలాల్ మోరియా ఇలా ప్రకటిస్తున్నారు:

"ఈసంవత్సరం జిల్లా రాజకీయ మహాసభలు, పెద్దయెత్తున జరగటానికి తగిన సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి. ఇందు నిమిత్తము జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీజలగం వెంకటరావు అధ్యక్షతన ఆహ్వాన సంఘము యేర్పడి కృషిచేస్తున్నది.

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనీలం సంజీవరెడ్డి యీమహాసభలను ప్రారంభించనున్నారు. రాష్ట్రనాయకప్రముఖులూ, మంత్రులూ, అల్లూరి, బ్రహ్మానందరెడ్డి, జె.వి. నరసింగరావు, డా॥ ఎం. చెన్నారెడ్డి, వి.బి. రాజు తదితరులు సభలలో పాల్గొంటారు.

మహాసభలో ఈజిల్లా రైతుకూలీ ప్రజల సమస్యలూ, వీటి పనతులూ, అభివృద్ధి కార్యక్రమాలూ, ముఖ్య చర్చనీయాంశాలుగా వుంటాయి. కాబట్టి మహాసభ యొక్క ప్రాముఖ్యతను జిల్లాప్రజానీకం అంతాగుర్తించి 19 తేదీన రానున్న జాతీయ నాయకులకు అఖండ స్వాగతం యివ్వాలనీ, ప్రజలందరూ తమకుగల జాతీయాభిమానాన్ని ఋజువుచేసుకోవాలనీ విజ్ఞప్తి చేస్తూ వున్నాను.

19వతేది మధ్యాహ్నం ఖమ్మంలో ప్రతినిధుల సమావేశం జరుగుతుంది. అదేరోజు రాత్రి వైరాలో బహిరంగ సభ జరుగుతుంది".

జూన్ 25 న నదీ జలాల దినం జరపండి

ఆంధ్రప్రజలకు అఖిలపక్ష కార్యాచరణ సమితి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 11

కృష్ణా-గోదావరీ నదీజలాల అఖిలపక్ష సమన్వితకార్యాచరణ సంఘ సమావేశము విజయవాడ దివ్యజ్ఞాన సమాజభవనంలో ఈమధ్య శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతను జరిగెను. కన్వీనరు డా॥ పరికాళచంద్ర శతపథి, కాట్రగడ్డ రాజగోపాలరావు, వై.వి. కృష్ణరావు, ఎల్లేపెద్ది వెంకటకృష్ణగారు, వావిలాలగోపాలకృష్ణయ్య యం.ఎల్.ఏ, డా॥ కె. అచ్చమాంబ ఎం.పి., మల్లెల శ్రీరామమూర్తి, ఇ. భవానీప్రసాద్, బి. శంకరయ్య ఎం.ఎల్.ఏ, తమ్మలపల్లి జగన్నాథం, జాపూడి యజ్ఞనారాయణ, విల్లర భావనారాయణ, అన్నే వెంకటేశ్వరరావు, నండూరి సీతాపతి ప్రభృతులు సమావేశానికి వచ్చారు.

కన్వీనర్ డా॥ శతపథిగారు అఖిలపక్ష సమావేశ వివరాలను తెలిపి జూన్ 25 న నదీజలాల దినోత్సవము అన్నిగ్రామాలలో జరుపబడు కృషి చేయవలసిందిగా అన్నిపక్షములవారికి వివరించారు.

అఖిల భారత స్వతంత్రపార్టీనాయకులు శ్రీ ఆచార్యరంగా గారు తనకు జాబువ్రాసిన విషయంవెల్లడించి, శ్రీ రంగా గారు అఖిలపక్ష కార్యాచరణ సంఘ కృషికి తోడ్పడదలచినందుకు శ్రీ శతపథి తమ కృతజ్ఞతను తెలిపారు.

సభ్యులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తీకరించిన పిమ్మట యీ దిగువ తీర్మానములు చేయబడెను:

అఖిలపక్ష కార్యాచరణ సమితిలో ఆంధ్రప్రదేశ్‌లోని శాసన సభ్యులు, శాసన పరిషత్తు సభ్యులు, లోకసభ, రాజ్యసభ సభ్యులెల్లరినీ సభ్యులుగా చేరగోరుతూ తీర్మానించారు.

అఖిలపక్ష కార్యాచరణ సమితి కార్యక్రమ, ప్రచారముల నిమిత్తము ఆర్థిక సంపత్తి అవసరం గనుక సభ్యులెల్లరూ పది రూపాయల వంతున చెల్లించగోరుతూ తీర్మానించారు.

యావదాంధ్రము నందలి ఆంధ్ర ప్రజలుతమతమగ్రామాల్లో జూన్25న నదీజలాల దినోత్సవంజరిపి, యీదిగువ తీర్మానాన్ని యథాతథంగా ప్యాసు చేసి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు పంపవలసినదిగా తీర్మానించారు.

1. కృష్ణా గోదావరీ నదుల జలాల పంపిణీ విషయంలో 1951వ సంవత్సరమున- మైసూరు, హైదరాబాదు, బొంబాయి, మద్రాసు, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలమధ్య జరిగిన ఒడంబడికను ప్లానింగు కమిషన్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు అంగీకరించియుండగా ఆ ఒడంబడికకు విరుద్ధముగా ఆంధ్రప్రభుత్వంలో సంప్రదించకుండా వారు వ్యతిరేకించినప్పటికి 1951వసంవత్సరపుఒడంబడికను తిరుగదోడు ఉద్దేశముతో కేంద్రప్రభుత్వం గుల్హాతీ కమిషన్‌ను నియమించుటను, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను నిలుపుదల చేయవలెననుటను యీసభవారు తీవ్రంగా నిరసిస్తున్నారు.

2. 1951 ఒడంబడికలో 25 సంవత్సరములలోగా అందుకు ఎట్టి మార్పులు చేయరాదని ఉండగా, నిర్ణీత కాలం పూర్తికాకమునుపే ఆ ఒడంబడికను మార్చుటకు ప్రయత్నించుటను ఆంధ్రప్రజానీకం సహింపజాలదని కేంద్ర ప్రభుత్వంవారికి యీ సభవారు స్పష్టంగా చెబుతున్నారు.

3. కేంద్ర ప్రభుత్వం మాటపైన యిదివరకే ప్రారంభించబడిన శ్రీశైలం- పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమములకు గుల్హాతీ కమిషన్‌తో నిమిత్తము లేకుండా శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణముకు వెంటనే సాంకేతిక అనుమతి యియ్యవలెనని కేంద్ర ప్రభుత్వం వారిని యీ సభవారు కోరుతున్నారు.

4. కేంద్ర ప్రభుత్వ అనుమతికి నిరీక్షించుతూ కాలయాపన చేయక శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమములను చురుకుగా కొనసాగించవలెనని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారిని యీ సభవారు కోరుచున్నారు.

విజయవాడ, గుంటూరు, తెనాలి, హైద్రాబాదు, రాజమండ్రి, ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం, ఒంగోలు, కనిగిరి, నెల్లూరు, నంద్యాల, కర్నూలు యీ ప్రదేశాలలో 25 వ తేదీ కార్యక్రమం జయప్రదంగా జరిపించ ఉపసమితులను నియమించారు.

సభలు జరుపదలచిన వారు వివరములకు డా॥ ప్రకాశచంద్రశతపథి, కన్వీనర్ అఖిలపక్ష నదీజలాల కార్యాచరణసంఘం, విజయవాడ-2కు వ్రాసి తెలుసుకొనవచ్చును.

అన్ని పక్షాలకు చెందిన ముఖ్యులు రాష్ట్రవ్యాప్తంగా వారం రోజులు ప్రాజెక్టు పరియాలలో తిరిగి ప్రచారం చేయగలరు.



పూనాలోని వాతావరణ పరిశీలన కేంద్రంలో ఏర్పాటై ఉన్న రాడార్ యంత్రం దీనితో తుఫానుల రాకడను కనిపెట్టవచ్చు.

నిజామాబాద్ జిల్లాలో ఎరువుల బ్లాక్ మార్కెట్?

(మావిలేఖరి)

నిజామాబాదు, జూన్ 11

నిజామాబాదు జిల్లాకు ప్రభుత్వం 8! వేల టన్నుల ఎరువు కేటాయించినది. ఆ ఎరువును జిల్లా పరిషత్తువారు సమితులకు పంచారు. కాని రైతులకు ఎరువు అందుబాటులోలేదు. నిజామాబాదులో అమోనియం సల్ఫైడ్ బస్తా ఒక్కంటికి రు. 70చొప్పున బ్లాక్ మార్కెట్‌లో అమ్మబడుచున్నది. సిమెంటు రు. 11న్నరకు బజారులో విక

అందమైన, ఘనమైన - శక్తివారి బట్టలలో మీ యొక్క జీవితము నిశ్చింతగా, మీ [illegible] సాయంకాలములు సంతోషవంతముగా నుండును.

[illegible] మిల్లుల వలువిధములైన రేయాన్లు, నైలాన్లు, క్రేపులు, జార్జెట్లు, టఫేటాలు, [illegible] మరియు బ్రోకేడ్లు అందమైన అద్దకములలో, సొగసైన రంగులలో [illegible]

శ్రీ శక్తి సిల్కులు పోదారి ఉత్పత్తి

Shakti Silks

శ్రీ శక్తి మిల్స్ లిమిటెడ్, పోదారి కేంద్రము, పోర్టు, బొంబాయి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోరు కార్పొరేషన్

టెండర్ నోటీస్

దిగువ పనుల నిర్వహించుటకుగాను యీ కార్పొరేషన్ రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి 27-6-61 మధ్యాహ్నం 12-0 గం. యీ కార్యాలయమునకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడు చున్నవి. టెండర్లు అదే రోజు సా: 15-30 గం. తెరువబడును.

రిజిష్టర్ కాని కంట్రాక్టర్లు పని అప్పచెప్పేలోపు సాలవెన్సీ, ఇన్‌కంటాక్స్ మరియు అనుభవపు సర్టిఫికెట్లు పంపి రిజిష్టర్ చేయించుకొనే యెడల టెండర్లు పంపవచ్చును.

క్రమ సంఖ్య	పనిపేరు, ప్రదేశము	పనియొక్క అంచనా విలువ	నగదులో చెల్లించ వలసిన డిపాజిట్ పైకం
1.	అసిఫాబాద్ డిపోవద్ద 10 రెండుగదుల టెన్‌మెంట్స్ మరియు స్టాఫ్‌కు ప్రత్యేక గది నిర్మాణము.	రు. 88,999-00	రు. 780-00

టెండర్ స్పెసిఫికేషనులు, ప్లానులు రు. 5/- (వాపసు యివ్వబడవు) చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ముషీరాబాద్‌నుండి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

తేది: 9-6-1961 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

తేది, థియేటరుకై ఎదురుచూడండి.

అద్భుత సాహసోపేతగాథా చిత్రము

మద్రాసు సినీలేబరేటరీ సమర్పించు జూపిటర్స్

కత్తిపట్టిన రైతు

(తెలుగు)

తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎమ్. సరోజ & టి. ఎ. మధురం.

దర్శకత్వం: ఎ. ఎస్: ఎ. స్వామి.

సంగీతం: పామర్తి.

—అన్న పూర్ణా విడుదల.

4 వ సంయుక్త వారం!

గీతా పిక్చర్స్ వారి:

ఋష్యశృంగ

తా: రాజసులోచన, హర్‌నాథ్, గుమ్మడి, రేలంగి, నాగయ్య, కె. రఘురామయ్య, కాంతారావు.

ప్రభాత్ చిత్రా లక్ష్మి

హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటలు: 6-00 మరియు 9-30.

—శ్రీనేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

మంగళవారం, జూన్ 12

476.4 మీ (740 కిలోసై)

ఉ: 5-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా 8-15 హిం-వా, 8-30 బాపూరావ్ జోషీ, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-8 కార్మికుల కార్యక్రమం 1-00 కన్నయాలాల్: ఘజల్, 1-15 బాపూరావ్ జోషీ, 1-30 వాద్య గోష్ఠి నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 కన్నయాలాల్: ఘజల్, 2-10 [illegible]-వా, 2-20 హైదరాబాద్ బిరలె, 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని, 6-30 నగరవాణి, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు 7-30 పెద్దపులి వేట ప్రసంగము, 7-40 విరామ సంగీతం, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 కిశాలోంకిబాతే (ఉర్దూ) జీనత్ నజీదా, 8-10 శ్రోతలు కోరిన పాటలు, 8-30 బాపూరావ్ జోషీ, 9-00 అం-వా, 9-15 ఉ.వా, 9-30 నమ్మినబంటు రేడియో సంక్షిప్తశబ్ద చిత్రం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 8-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 సింగరాజు సూర్యనారాయణ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 (499 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-45 వీణ: నిలయవిద్వాంసుడు శంకరాభరణం రాగం, తానం, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 వాతావరణ, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 వి.ఎల్. జానకిరామ్: వీణ, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 పేరంటం, 1-30 గీతసుంజరి, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-45 బొమ్మరిల్లు పాటలు, 8-00 వి. ఎల్. జానకిరామ్: వీణ, 8-30 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు. 9 00 అం-వా, 9.15 శాస్త్రీయ సంగీతం, 9-30 నమ్మినబంటు రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బేసిక్ శిక్షణ అభ్యర్థుల ఎంపిక

సిద్దిపేట, జూన్ 11

బేసిక్ శిక్షణ అభ్యర్థుల నియామకము తెలుగు మరియు ఉర్దూ తరగతులనుండి జూన్ 5 మరియు 6 తేదీలందు శ్రీయుత గోపాలకృష్ణమూర్తి (జిల్లా విద్యాశాఖాధికారి) మరియు శ్రీయుత వై.వి.యన్. చార్యులు (ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు) ఆధ్వర్యంలో జరిగెను. 150 సీట్లకు 750 మంది అభ్యర్థులు అప్లయి చేశారు.

"మలేరియా యూనిట్ వర్కర్లు" నియామకము జూన్ 6 న జరిగెను. శ్రీయుత డా॥ రాఘవేంద్ర రావు (జిల్లా మలేరియాఆఫీసర్). శ్రీయుత నాగప్ప (జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సంగారెడ్డి) పర్యవేక్షణలో యీ సెలక్షన్ జరిగినది. 42 మంది అభ్యర్థులు వర్కర్లుగా, 8మంది సుపీరియర్ వర్కర్లుగా నియమింపబడినారు

శ్రీ వీరేశ లింగం కవి వర్ధంతి

పామర్రు, జూన్ 11

భారత సమితి ఆధ్వర్యమున ఇటీవల శ్రీదత్తాత్రేయ విద్యాలయములో శ్రీకందుకూరి వీరేశలింగం కవి 42 వ వర్ధంత్యుత్సవము జరిగింది.

శ్రీ గోగంటి దుర్గా మల్లికార్జున రావు సభకు అధ్యక్షత వహించారు శ్రీయుతులు టి వీరాంజనేయులు, చాగంటి శరభయ్య, శ్రీవీరేశ లింగం పంతులు చేసిన భాషణలు సభను కొనియాడి జోహారు లర్పించారు.

ప్రజాభిప్రాయాన్ని అనుసరించే ముందుకు పోదాం

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి అభిభాషణ

(స్వ. వి.)

గుంటూరు, జూన్ 11

మనకు చెత్త అవసరం లేదు గట్టి సరకు నిశ్శాల్యయిన సరకు కావాలి. ఓడిపోయినా ఫరవాలేదు ప్రత్యర్థుల స్థానాల్లో ఉందాం. మనమేశాశ్వతంగా మంత్రిత్వం వహిస్తామని ఎలా అనుకొంటాం. ప్రజాభిప్రాయాన్ని బట్టి పోదాం. ప్రజలు ఉండమంటేనే మంత్రులుగా ఉందాం. ఏదయినా ప్రజలు చెప్పాలి గాని పార్టీలు గాదు. అనారోగ్యకరమయిన కలయికలు మనకు వద్దు అని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డి, ఈమధ్య ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

శ్రీ మంతెన వెంకటాలు ఎం. ఎల్. ఎ. కాంగ్రెసు కార్యదర్శి సభాధ్యక్షత వహించారు. పట్టణ కాంగ్రెసు సంఘం పక్షాన శ్రీ కొత్త వెంకటేశ్వర్లు, తాలూకా కాంగ్రెసు సంఘం తరఫున శ్రీ శ్యామల గోపాల రెడ్డి అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులకు స్వాగతపత్రాలు సమర్పించారు. గుంటూరు నగరంలోని ఇతర మండల కాంగ్రెసు సంఘాలు గూడా సన్మాన పత్రాలు సమర్పించినవి.

శ్రీ అల్లూరిసత్యనారాయణరాజు మాట్లాడుచూ, కావ సంఘర్షణను జూచి భయపడరాదనీ, సంస్థ అదర్శాలు దృష్టిలో పెట్టుకొని, సంస్థ శ్రేయస్సు నిమిత్తం కష్టపడి పనిచేయాలనీ, రానున్న ఎన్నికలలో రాష్ట్ర గౌరవ ప్రతిష్ఠలు నిలచేటట్లుగా కాంగ్రెస్ పనిచేయగలదని హామీఇస్తున్నామని (హర్షధ్వానాలు) అన్నారు.

అనంతరం శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుచూ దేశంలో భాషావాదం మతోన్మాదం, కుల తత్వం- ఇవి తీరని సమస్యలుగా తయారయి అవలు అంతకన్నా ప్రధానమయిన, జాతీయఅంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి ఆటంకం కలిగిస్తున్నవనీ, ఇదేతనాడు ఒక బ్రహ్మాండమయిన సమస్య అయిందనీ అన్నారు.

కాంగ్రెస్‌సంస్థ బలపడటానికి, స్థిరపడటానికి కాంగ్రెసు కార్యకర్తలు ఇకా ఎంతో కృషి చేయాలని, ఆపని జరగటానికి వారు తమ శక్తి సామర్థ్యాలమీద, తమ సంస్థ పట్ల తమసంస్థ కార్యక్రమాలమీద ఆత్మ విశ్వాసము, నమ్మకం గలిగియుండాలనీ. అంతేగాని కార్యకర్త లందరు, కాంగ్రెసు వారందరూ ఐక్యతతో సుశిక్షితులయి కలసి మెలసి పనిచేయాలనీ అన్నారు.

కాంగ్రెసు అభ్యర్థులను జనరల్ ఎన్నికలకు నిలబెట్టు విషయం ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:

"నీవు చెప్పిన వ్యక్తినిపెడితేఆతనికి కోపం. ఆతని వ్యక్తిని నిలబెడితే నాకు కోపం. ఇలాంటి సందర్భములో ఎలా జరగటం? స్వప్రయోజనాలకోసంగాక దేశం మొత్తం ప్రయోజనాల నాశించి నిలబెట్టబడినవ్యక్తి ఎంతవరకుపయోగపడతాడు అన్న అంశాన్ని గుర్తించి సరిఅయినవానిని, అర్హుడైనవానిని ఎన్నికలకు నిల్పోపెట్టాలి. కాంగ్రెసు భవిష్యత్తు అంతా దీనిమీదనే ఉన్నది కనుక చాలా జాగ్రత్తగా ఆలోచించి అభ్యర్థుల నిర్ణయం జరుగాలి.

ఏపార్టీ గెలుస్తుందో ముందుగా ఊహించుకొని, ఆపార్టీలో జేరేమహాను భావులున్నారు అలాంటివారు మనకు వద్దు; వారు కాంగ్రెసులో చేరితే కాంగ్రెసు ఓడిపోతుంది. చెత్త మనకు ఎన్నడూ వద్దు అని గూడా అన్నారు.

మన కాంగ్రెసు సంస్థకు బ్రహ్మాండమయిన చరిత్ర ఉన్నదనీ, మనం చేసిన కృషి గూడా మహోన్నతమైనదనీ కాకపోతే ఎక్కడయినాలోపాలంటూ ఉండవచ్చుననీ వానికి కారణభూతులైనవారిపై చర్యగూడాతీసుకొంటుందని, కనుక మనకార్యకర్తలు గర్వించవలసినదే; చిన్నతనం పడవలసిన అవసరం లేదని శ్రీ నీలం సంజీవ రెడ్డి అన్నారు.

"వాడు స్వరాజ్య సాధనే మన ఆశయం; మనలక్ష్యమూను. కానిఈవాడు సామ్యవాదస్థాపన మన ధ్యేయము. అందరు పయికి రావటానికి అందరికి తగినఅవకాశాలివ్వటమే మనధ్యేయం. సహకార వ్యవసాయం కావాలంటున్నాం. అందరం కలసి ఉమ్మడిగా వ్యవసాయం చేసికొనటం తప్పా. ఒకరికే వందలాది ఎకరాలు ఉండాలంటారా? ఒకరే బాగుపడటం న్యాయమా? స్వతంత్ర పార్టీవారికి సామ్యవాదంతో పనిలేదు. ఏ కొద్దిమందో బాగుపడాలంటారు. ఒకరికే వందఎకరాలుంటే మిగతావారి గతి ఏం కావాలి" అని అన్నారు అఖిల భారత జాతీయ కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు.

పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్త వేంకటేశ్వరు వందనసమర్పణతో సభ ముగిసింది.

భారతీయ క్రీడాకారులు శక్తిమంతులు

అమెరికన్ ఒలింపిక్ యోధుడు కల్ బ్రిత్ అభివర్ణన

వాషింగ్‌టన్, జూన్ 11

"శిక్షణ, అభివృద్ధి కొంత సమయం భారతీయ క్రీడాకారులు అంతర్జాతీయ పోటీలో ఎక్కువ విజయాలు సాధించటానికి కావలసినవి ఇవి మాత్రమే" అని అమెరికన్ ఒలింపిక్ ట్రాక్ యోధుడు జామువా కల్ బ్రిత్ తెల్పెను చెప్పారు

క్రిందటేడాది ఒలింపిక్ పోటీలో భారతదేశానికి చెందిన 400 మీటర్ల యోధుడు మిల్కాసింగ్ ప్రదర్శించిన ప్రతిభను కల్ బ్రిత్ వర్ణిస్తూ "రోమ్‌లో మిల్కాసింగ్ ఈ విషయాన్ని నిరూపించగలిగాడు తీవ్ర శిక్షణ ద్వారా ఈ యన ప్రపంచములోని ఉత్తమ క్రీడాకారులు 6 గురిలో ఒకరుగా పేర్గాంచాడు" అన్నాడు.

ఫిలడెల్ఫియాలోని టెంపుల్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ డిగ్రీ చదువు ఇటీవలే పూర్తిచేసిన శ్రీ కల్ బ్రిత్ జూన్ 16 వ తేదీ న్యూఢిల్లీకి బయలుదేరబోతున్నాడు. అమెరికా ప్రభుత్వ గ్రాంటుతో రాజకుమారి స్పోర్ట్సు ఆర్గనైజేషనులో కోచ్ (శిక్షకుడు) గానూ క్రీడా వ్యవహారాల సలహాదారుగానూ పనిచేస్తాడు.

భారతదేశానికి బయలుదేరేముందు జరిగిన ఒక ఇంటర్వ్యూలో "నేను అక్కడకు వెళ్ళిన తర్వాత నాకు తెలిసిన సమస్తమూ బోధిస్తాను. మిల్కాలాంటి యోధులనుమరి కొంతమందిని తయారు చేసేటందుకు కాయశక్తులాప్రయత్నిస్తానని తెల్పారు

అంతర్జాతీయ పోటీల్లో శ్రీ కల్ బ్రిత్ యోధుడుగా పేర్గాంచాడు. 1958 లో మెల్‌బోర్న్‌లో జరిగిన ఒలింపిక్ క్రీడల్లో 400- మీటరు హర్డిల్స్ పోటీలో మూడవ స్థానము సంపాదించాడు 44) గజాల హర్డిల్స్‌లో ఒక ఏడోది పాటు ప్రపంచ రికార్డులు నిలబెట్టుకున్నాడు.

400-మీటరు హర్డిల్స్‌లో అమెరికన్ ఛాంపియన్‌గా మూడు సార్లు పాన్ అమెరికన్ ఛాంపియన్‌గా రెండుసార్లు విజయము సాధించాడు.

కల్ బ్రిత్‌కు ఈ ప్రయాణము తన ఇంటికి వచ్చినట్లే ఉంటుంది. ఎందుకంటే 1958 లో అమెరికా ప్రభుత్వము పనుపు ఇండియా మొదలైన బరోపా ఆసియా దేశాలను సందర్శించిన అమెరికన్ క్రీడాకారులలో కల్ బ్రిత్ కూడా ఉన్నాడు.

"మేము ఇండియాలో ఉన్న కొద్ది కాలములో అక్కడి ప్రజానీకం మా పట్ల చూపిన ఆదరాభిమానాల మూలముగా ఆ దేశము అంటే నా కెంతో అభిమానము ఏర్పడింది. అంతకంటే అధికముగా వేరేఎక్కడా పొందగలనని అనుకోను" అన్నాడు కల్ బ్రిత్.

"అక్కడి ప్రజలు ఏ పనినయినా త్రికరణశుద్ధిగా ఆచరిస్తారు. అందుచేతనే భారతదేశానికి తిరిగి రావాలని నిశ్చయించుకున్నాను" అన్నాడాయన

అంతర్జాతీయ పోటీల్లో నూకలు సు ఆనందర్శన లో నూ కొన్న భారతీయులతోనూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే ఉన్నానని చెప్పారు వీరిలో ట్రాక్ కోచ్ (శిక్షకుడు) బల్ దేవ్ సింగ్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (న్యూఢిల్లీ) స్పోర్ట్సు ఎడిటర్ వెర్నన్ రాం, రాజకుమారి కోచ్ టి. డి. రామానుజం కూడా ఉన్నారు. భారతదేశము సందర్శించినప్పటినుంచీ ఆ దేశములోని క్రీడాకారులకు సలహాదారుడుగా రావాలని తను ఎప్పుడూ భావిస్తూనే ఉండేవాడినని ఆయన చెప్పారు.

"వారు బహు సమర్థులని అప్పుడే గ్రహించాను. అప్పుడే అక్కడ ఉండిపోయి వారితో కలిసి మెలిసి పని చేయలేకపోయినానే అని విచారపడ్డాను" అన్నాడు.

అనేక యూరోపియన్ దేశాలలో జరిగే పోటీల్లో ఇండియన్ క్రీడాకారులు వెళ్ళి పాల్గొనటము మంచిదని ఆయన అంటాడు.

"వారు కూడా క్రీడాకారులుగా ఖ్యాతి చెందటానికి ఇలాంటి పోటీల్లో పాల్గొనటము అవసరమని నేను భావిస్తున్నా. మిల్కాసింగ్ ఒలింపిక్ పోటీలో పాల్గొనే ముందు అలాంటి అనుభవము కొంత సంపాదించాడు. అది ఆయనకు ఎంతో మేలు చేకూర్చింది అనుకుంటాను.

కల్ బ్రిత్ భార్య ఆగస్టులో ప్రసవించవచ్చు. అందుచేత తమ మూడేళ్ల కుమారుడు కవిల్‌లో అమెరికాలో ఉండిపోతుంది. అయినా, నవంబరులో న్యూఢిల్లీ వచ్చి భర్తను కలుసుకో వచ్చునని కుంటున్నది.

మంతెన పంచాయతీ సమితిలో విద్యాగోష్ఠి

(స్వ వి.)

మంతెన, జూన్ 11

మంతెన పంచాయతీ సమితి ఆధ్వర్యంలో, బ్లాకు ప్రాంతంలో నిర్బంధోచిత ప్రాథమిక విద్య నమలుపటుచు విషయమై శ్రీ పి. కిషన్ రావు, (సమితి ప్రెసిడెంటు) అధ్యక్షతన ఒక చర్చాగోష్ఠి నిర్వహింపబడినది. దీనిలో స్థానిక ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, పండితులేగాక ఈ తాలూకా ఎం. ఎల్. ఎ శ్రీ పి. వి. నర్సింహారావు గూడ పాల్గొన్నారు.

శ్రీఎల్. విశ్వనాథరావు (డిప్యూటీ ఇన్స్పెక్టర్) చర్చ నీయాంశమును ప్రవేశపెడుతూ ప్రాథమిక విద్యను నిర్బంధ పరచుటకు సంబంధించి ముఖ్యమైన ఈ క్రింది అంశాలపై సత్యులను తగుసూచనలను ప్రతిపాదించుటకు కోరారు.

(1) నిర్బంధము నమలు పరచుటచాని పర్యవసానములు (2) పాఠ్య ప్రణాళిక-బేసిక్ విద్య (3) పాఠశాల సమయములు-సెలవులు (4) విద్యార్థులనమోదు నియమ కార్యక్రమము (5) నిర్బంధమునమలు పరచుటలో ఉపాధ్యాయుని పాత్ర (6) స్థానిక సంఘముల సహాయ సహకారములు (7) పాఠశాలల మరియు ఉపాధ్యాయుల వసతి సౌకర్యములు (8) మధ్యాహ్న భోజన సదుపాయములు (9) పాఠ్యపుస్తకములు మరియు వ్రాత పరికరముల సమకూర్పుట. ఈ అంశములపై తగు సూచన లిచ్చుటకు ఏర్పడిన మూడు కేంద్రాలు ఉపసంఘాలకు వరుసగా శ్రీయుతులు వేంకట రాజన్న అవధాని, ఎం నర్సింహారెడ్డి, మోతీరాం రాధాకృష్ణయ్య సమావేశకర్తలుగా నియమింపబడ్డారు. ఇవి తమ చర్చలను ప్రారంభించే ముందు శ్రీ పి. వి. నర్సింహారావు ప్రసంగిస్తూ ప్రభుత్వ పక్షాన ఈ విధానమును ప్రవేశ పెట్టుటలో కొన్ని కార్యతలప్పించబడిన తామూ, తమ అనుచరులూ ఈ సెమినార్ ద్వారా చేయబడిన ప్రతిపాదనలను సాధ్యమయి నంతవరకు కార్యరూపములో పెట్టుటకు హామీ నిచ్చారు.

శ్రీ అవధాని మన జాతీయ ప్రభుత్వముద్దేశించుచున్న సోషలిస్టు సమాజ వ్యవస్థాపనలో నిర్బంధ ప్రాథమిక విద్యకుగల ప్రాముఖ్యతను వివరించారు. శ్రీ ఆర్. కిష్టయ్య ఉపసంఘాల తర్వాతలో పాల్గొనవలసిన వారి పేర్లను ప్రకటించడముతో ప్రాతఃకాల సమావేశము ముగిసింది.

మధ్యాహ్న సమావేశంలో సమావేశ కర్తలు తమకీయబడిన విషయాలపై చర్చలకు ప్రక్రమించారు. సుమారు 3 గంటల సుదీర్ఘ చర్చల తరువాత పైనపేర్కొనబడిన మూడు సబ్ కమిటీలు తాము చేసిన వివిధ ప్రతిపాదనలను నివేదికల రూపములో సాయంత్రము శ్రీ పి. వి. నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశములో సమర్పించాయి.

ఈ సందర్భాన శ్రీయుతులు పి. కిషన్ రావు; పంచాయతీసమితి అధ్యక్షులు; జి రాములు; ఎం. ఎల్. ఏ. రామానుజాస్వామి; ఎస్. ఇ. ఓ తమ ప్రసంగాలలో కొన్ని సూచనలు చేశారు. తరువాత ఉపసంఘాలు సమర్పించిన ప్రతిపాదనలు ఏకగ్రీవముగా ఆమోదింపబడ్డాయి.

అధ్యక్షుని తుదివలుకు తరువాత శ్రీ ఎస్. నారాయణరావు (బి.డి.ఓ.) కృతజ్ఞతల సమర్పించారు.

భారతముస్లింలకన్వెన్షన్

ముస్లింలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 11

భారతముస్లింల కన్వెన్షన్ ఏర్పాటు చేసిన మూడు కమిటీలు ముస్లిం వివిధ సమస్యల పరిశీలించినవి. శాంతి భద్రతలు జాతీయ సమైక్యత ముస్లిం బాధితుల పునరావాసము మున్నగు అంశాలపై తీవ్ర చర్చ జరిగినది. జాతీయ ఐక్యతాసాధనకు సోషలిజం మరియు మతపాతిక రహిత విధానములో విశ్వాసముకల అన్ని పక్షాల సమావేశాన్ని ప్రధాని నెహ్రూ ఏర్పరచాలన్న ప్రతిపాదన ఈ కన్వెన్షన్ ఏర్పరచిన ఒక కమిటీలో చర్చకు వచ్చినది.

నఫీల్డ్ ప్రభువు వితరణ

లండన్, జూన్ 11

మారిస్ గారేజెస్ లిమిటెడ్‌నుంచి వచ్చే నికరలాభ మంతటినీ అంధులూ బధిరులూ, దిక్కులేని పిల్లలకు పంచిపెడ్తానని బ్రిటిష్ మోటార్ కార్ల ఉత్పత్తిదారు నఫీల్డు ప్రభువు ప్రకటించారు. ఇప్పటికేవారు 8,00,00,000 లు విరాళంగాఇచ్చారు. నఫీల్డు ప్రభువు వయస్సు 83 సంవత్సరాలు. సైకిల్ మరమ్మతు పనితో జీవితం ప్రారంభించిన సంగతిని వారు ఈనాటికీ విస్మరించలేదు

సింగరేణికాలరీస్ కంపెని లిమిటెడ్

టెండర్ నోటీస్

దిగువ నుదాహరించిన పనులకు పి. డబ్ల్యు. డి. మరియు ప్రఖ్యాత సంస్థలలో రిజిష్టరయిన కంట్రాక్టర్ల నుండి దిగువ సంతకము చేసినవారిచే సీల్డుటెండర్లు కోరబడుచున్నవి:-

పని పేరు	అంచనా ఖరీదు	డిపాజిట్ పైకం (పనియొక్క అంచనా ఖరీదులో 1%)	టెండర్ ఫారం ఖరీదు	పూర్తి చేయ వలసిన గడువు.
1. తాండూర్ కాలరీస్‌లో క్వార్టర్స్ వద్ద ఫిల్టర్ బెడ్, సెటిలింగ్ టాంక్ విస్తరణ.	42,000/-	రు. 420/-	రు. 5/-	టెండరు అంగీకరించినతేదీ నుండి 8 మాసములు
2. తాండూర్ కాలరీస్‌లో భజన్ మందిర్ ప్రాంతమున ఫిల్టర్ బెడ్, సెటిలింగ్ టాంక్ విస్తరణ.	22,000/-	రు. 22/-	రు. 5/-	"
3. తాండూర్ కాలరీస్‌లో శాంతిఖని ప్రాంతమున ఫిల్టర్ బెడ్, సెటిలింగ్ టాంక్ విస్తరణ.	44,500/-	రు. 445/-	రు. 5/-	"
4. తాండూర్ కాలరీస్‌లో బూదా ప్రాంతమున ఫిల్టర్ బెడ్, సెటిలింగ్ టాంక్ నిర్మాణము	17,000/-	రు. 170/-	రు. 5/-	"

1.) టెండర్లు 8-7-61 సా: 5-0 గం: వరకు అంగీకరించబడును.

2) టెండర్లు 8-7-1961 సా: 4-0 గం: తెరువబడును.

3.) క్వాంటిటీలు, షెడ్యూళ్ళలో టెండరుఫారము పే మాస్టర్, సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ P. O మరియు ఏజంట్, తాండూర్ డివిజన్ సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ బెల్లంపల్లి P. O మరియు సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్, మెహర్ మన్జిల్, రెడ్‌హిల్స్ P. B No. 18, ఖైరతాబాద్ P. O. హైదరాబాద్-దక్కన్-4. అం.ప్ర. ల నుండి ఆఫీసు పనివేళలలో ఉ: 8-0 నుండి సా: 5-0 గం: వైన పేర్కొనబడిన ప్రతిచానికి ఎదుటగా చూపబడిన డబ్బు చెల్లించి 26-6-1961 వరకు పొందవచ్చును.

4) కోరబడిన డిపాజిట్ పైకం పేమాస్టర్, కొత్తగూడెం కాలరీస్ లేక ఏజంట్, తాండూర్ డివిజన్, బెల్లంపల్లి కార్యాలయములలో నగదు లేక గవర్నమెంటు సెక్యూరిటీలలో చెల్లించి రసీదుపొంది అట్టిదానిని టెండరువెంట జతపరుచవలెను. రసీదు లేని టెండర్లు పరిశీలించబడవు.

5) గెలుపొందిన టెండరుదారు అగ్రిమెంట్ బాండుమీద సంతకములుచేసే సమయమున పనియొక్క అంచనా ఖరీదులో 1% అదనపు డిపాజిట్ చెల్లించవలెను.

6.) పని ఎమ్. డి. ఎస్. ఎస్. ప్రకారము నిర్వహించవలెను.

7.) ఏకారణము చూపక ఏ టెండరుకాని కొంతభాగము గాని లేక పూర్తి టెండర్లు గాని నిరాకరించుటకు దిగువ సంతకము చేసినవారు హక్కుగలిగియున్నారు.

జనరల్ మేనేజర్,

సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్,

కొత్తగూడెం కాలరీస్ P. O. (ఆంధ్రప్రదేశ్)

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డామ్)

టెండర్ నోటీసు

నెం. 2 CCI/31-62/106M/CCI.

దిగువ నుదాహరించిన పనులకు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆంధ్రా ప్రదేశ్, కేంద్ర ప్రభుత్వము లేక ఏ ఇతర రాష్ట్ర ప్రభుత్వములలోనైన రిజిష్టరయిన (ఎ) తరగతి కంట్రాక్టర్ల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డామ్ డివిజన్ నెం. 1. నాగార్జున సాగర్ డామ్, విజయపురి వార్డ్, మిర్యాలగూడ తాలూకా, నల్గొండ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్‌కు 12-7-1961 సాయంత్రం 4-0 గం: లోపు అందునట్లు ప్రత్యేక సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అట్టి వాటిని అదే రోజు సా: 4.15 గం: తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళు ఇతర డాక్యుమెంట్లు ఆఫీసు వేళలలో 12-6-61 నుండి 11-7-61 వరకు ప్రతి సెట్టుకు రు. 25-50 చెల్లించి పొందవచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	డిపాజిట్ చేయ వలసిన మొత్తం	పూర్తి చేయ వలసిన గడువు	కంట్రాక్టు స్వరూపం
1	2	3	4	5
1.	జోన్ ఎ-లో గ్రౌండ్ వ్యారీ నుండి నాగార్జున సాగర్‌కు రబల్ సప్లయి, తీసుకొని పోవుట.	16,875/-	ఒక సంవత్సరం	లమ్‌సం కంట్రాక్టు
2.	జోన్ బి- ,,	16,875/-	,,	,,
3.	జోన్ సి- ,,	16,875/-	,,	,,
4	జోన్ డి- ,,	16,875/-	,,	,,
5.	జోన్ ఇ- ,,	16,875/-	,,	,,

ఉస్మాన్ షాహి మిల్స్ లిమిటెడ్

హైదరాబాద్ (ఆం-ప్ర)

ప్రకటన

కంపెనీల చట్టపు 314 (1) సెక్షన్‌తో చదువబడే 310 (1) సెక్షన్ ననుసరించి, మార్పుచేయబడిన ప్రకారము, కంపెనీ లాభదాయకమునకు ఆఫీసు నిర్వహణ కొరకు బన్సీలాల్ బిసేర్‌దాస్ ప్రయివేట్ లిమిటెడ్, డైరెక్టర్లు, మేనేజింగ్ ఏజంట్లు మరియు మేనేజింగ్ ఏజంట్ల అసోసియేట్, అందువైన శ్రీ గోవిందదాస్ మెహరాశాను నియమించుటకు కేంద్ర ప్రభుత్వానుమతి పొందుటకుగాను దరఖాస్తు తయారు చేయబడునని ఉస్మాన్ షాహి మిల్స్ లిమిటెడ్ యొక్క సభ్యులకు 1956 కంపెనీల 412 (3) సెక్షన్ ప్రకారము ఇందు మూలమున తెలుపనైనది.

269/270. జాన్సన్‌లేన్
గన్‌ఫౌండ్రి హైదరాబాద్ (ఆం-ప్ర)
9-6-1961

ఉస్మాన్ షాహి మిల్స్ లిమిటెడ్:
తరపున.
హెచ్. ఎ మోసుం,
సెక్రటరీ.

అధికారాలంతన్నా ప్రజాసేవదృష్టిప్రధానం

పంచాయత్‌లు, సమితుల అధ్యక్షులకు కాంగ్రెస్ అధ్యక్షుని సలహా

(స్వ వి.)
గుంటూరు, జూన్ 11

"మా అధికారాలేమి అనేదృష్టితో గాక, ప్రజలకు సేవచేయటానికి మాకు గల అవకాశాలేమిటి అనేదృష్టిపంచాయతీలు, పంచాయతీ సమితుల అధ్యక్షులకు ఉంటే తప్ప అవి పురోగమనాన్ని సాధించలేవు ఎవరినిఉద్యోగం నుంచి తీసేద్దాం, ఎవరిని క్రిందికిలాగుదాం అనేదృష్టి నిర్మాణాత్మకమైనదిగాదు. ఇది ప్రమాదకరమయినది. ఈ విషయం బాగాగుర్తుంచుకోవాలి" అని అఖిలభారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవలి జిల్లాపరిషత్ కార్యాలయ భవనశంకుస్థాపన సందర్భములో పర్చడిన మహాసభలో మాట్లాడుతూ అన్నారు.

రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభాధ్యక్షత వహించారు. జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు ఎం. ఎల్. ఏ. స్వాగతప్రసంగాన్ని శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి సమర్పించారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిమాట్లాడుతూరాష్ట్రమంతటిలోనూగుంటూరు జిల్లా పరిషత్ చాలా పెద్దదనీ అంతేగాక ఇది రాష్ట్రమంతటిలోనూఆదర్శప్రాయమయిన పరిషత్తుగా వర్ధిల్లగలదని భావిస్తున్నామనీ అన్నారు. పరిషత్తుభవననిర్మాణానికై రు. 3 లక్షలు ఇవ్వబడినవనీ అవసరమయితే ఇంకా ఇవ్వబడుతుందనీ అన్నారు.

అసెంబ్లీ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు మాట్లాడుచూ, కమ్యూనిజం అనే నిర్బంధ జానిసత్వం గాని, పెట్టుబడిదారీ విధానమనే కొద్దిమంది లక్షాధికారులయ్యే పద్ధతి గాని మనకవసరంలేదనీ. అందరుసమానంగా అన్ని రంగాలలో పైకిరావటానికి అవకాశాలను కల్పించే స్వామ్యవాదమే మన ధ్యేయమనీ, అందుకే మనం ఆ సామ్యవాద వ్యవస్థా నిర్మాణానికయి అహర్నిశలు కృషిచేస్తున్నామని అన్నారు.

శ్రీ అల్లూరినత్యనారాయణరాజు పి. డబ్ల్యు. డి. మంత్రి మాట్లాడుతూ గ్రామాల స్వరూప స్వభావాలను మార్చటంలో, గ్రామీణుల అభివృద్ధిని తీర్చి దిద్దటంలో అధికారవికేంద్రీకరణ సిద్ధాంతం జయప్రదంకావాలనీ, అలా అయిననాడే దీని సంపూర్ణ స్వరూపం దీని విజయం లోకాని కర్థం కాగలదనీ ఏదయినప్పటికీ మనం అమలు జరిపిన ఈసిద్ధాంతం ఇతర రాష్ట్రాలకుగూడా మార్గదర్శకమయినదనీ అన్నారు. మనం భాషావాదులమే గాని, భాషోన్మాదులంగామనీ, ఐక్యతను సాధించటంలో ఆంధ్రులే ముందంజ వేస్తున్నారని ఋజువు పరచుకోగలమని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కంటాగుంటూరుజిల్లా తలమానికంగా ఉంటుందని ఆశిస్తున్నామని గూడా ఆయన అన్నారు.

శ్రీ కల్లూరి చంద్రమౌళి మాట్లాడుతూ కాంగ్రెసు బలపడునట్లు చేయటానికే ప్రతి కాంగ్రెసు కార్యకర్త ఐక్యతతోనిలచిపనిచేయాలనిఅన్నారు.

అఖిలభారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ,అనధికారులయినసమితి అధ్యక్షులు, పరిషత్ అధ్యక్షులుతమకంతగా అధికారాలులేవని అంటున్నారనీ ప్రజాసేవ చేయాలనుకొనేవారీవిధంగా నేరారోపణచేయరాదనీ, రెండుచేతులు కలసి ఏవిధముగా పనిచేస్తవో అలాగే అధికారులు, అనధికారులు కలసి పని చేయాలనీ, అప్పుడే గ్రామాలు ఆయారంగాలలో ముందుకు పోవటంగానీ జరుగుతుందనీ అన్నారు.

ప్రజలుపరిపాలనలోభాగస్వాములు అయినపుడే ప్రజాస్వామ్య సార్థకత వెల్లడి కాగలదనీ, గ్రామాలకు కొంత స్వేచ్ఛఇస్తే తప్ప అవి పురోగమించలేవనీ, లోపాలంటూ ఉంటే వానిని తొలగించుకోవాలనీ, తొలగించుకుంటామనీ, ప్రజాస్వామ్యమన్నాక లోపాలంటూ లేకుండా ఉండటం అసంభవమనీ వానినీ సరిదిద్దుకుంటామనీ అన్నారు.

ఏమైనప్పటికి మనసిద్ధాంతం గాంధేయ సిద్ధాంతంమీద మనకాంగ్రెసు కార్యక్రమాలమీద విశ్వాసం, నమ్మకం ఉండాలనీ, ఈరెండు అలా ఉండగా మనమీద మనకు ఆత్మ విశ్వాసం ఉన్నవాడు సమాజం, దేశం సమ్జ్వల భవిష్యత్తు నందుకొనగలమనీ అన్నారు శ్రీ నీలం సంజీవరెడ్డి గారు.

జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ గాలిబ్ సాహెబు వందన సమర్పణ గావించారు.

ఈ సమావేశానికి నగరంలోని పలువురు పెద్దలు విచ్చేశారు.

జిల్లా పరిషత్తువారు శ్రీ నీలం సంజీవ రెడ్డిగారికి, మంత్రులకు, అహ్వానితులకు భోజనాలేర్పాటు చేశారు.

పంచదారపరిశ్రమ-నిజాంసుగర్ ఫ్యాక్టరీ

(ఆ.వి.) హైదరాబాద్, జూన్ 11

ఆంధ్రప్రదేశములో పంచదార పరిశ్రమ ముందంజవేయునున్నది. భారతభూమిలోకెల్ల పెద్దదైన ఈ నిజాంసుగర్ ఫ్యాక్టరీ పంచదార పరిశ్రమకు కిరీటమువంటిది. ఈ సంవత్సరము, ఈ ఫ్యాక్టరీ చరిత్రలో పండించినంత చెరుకుపంట, పంచదార దిగుబడి ఎన్నడునుకాలేదు. 8 నెలలు 1960-61వ సీజను నడిచినది. అక్టోబరులో ప్రారంభించి 1961వ సంవత్సరము జూన్1వ తేదీకి నిజాం సుగర్ ఫ్యాక్టరీవారు క్రషింగ్ సీజను సమాప్తి చేసినారు. 6,52534 బస్తాల పంచదారను ఈ ఫ్యాక్టరీ తయారు చేసినది. ఆడిన చెరుకు 6,48900 టన్నులు. పంచదార శాతము (10.05 0/0) ఈ విధముగా ఈ నిజాం సుగర్ ఫ్యాక్టరీ ఎన్నియోధన విజయములు సాధించినది. మన ఆంధ్ర దేశములో తల ఒకటికి 89 పౌనుల పంచదారను సంవత్సరమునకు వాడుచున్నారు. బెల్లము తల ఒకటికి సంవత్సరమునకు 18 పౌనులు వాడుచున్నారు. మన రాష్ట్రములోఉత్పత్తి చేయబడిన పంచదార 1,42000 టన్నులు. బెల్లము 2,90000టన్నులు. ఇందులో ఏటేటా 14000 టన్నుల పంచదార ఎగుమతి చేస్తున్నాము. 37,000 టన్నుల బెల్లమునుకూడా ఏటేటా ఎగుమతి చేయుచున్నాము. తెలంగాణా ప్రాంతములోకల్లా ఒక్క నిజామాబాదు జిల్లాలో నూటకి 90 పాళ్ళ చెరుకు పండును. చెరుకుపంట రైతుకు చాలా లాభదాయకముగా నున్నది. సి ఓ 527, సి. ఓ. 419 అన్ని ప్రాంతముల చెరుకు పంటకు అనుకూలముగానున్నది. ఆంధ్రప్రదేశములో 1,75000 ఎకరములు మాత్రం చెరుకుపంట క్రింద యున్నది. ఈ విధముగా ఈ మహాద్భుతమైన చెరుకు పంట, పంచదార పరిశ్రమ మన దేశములో వృద్ధిలో ఉన్నవి. నిజాంసుగర్ ఫ్యాక్టరీవారు రోజు ఒకటికి సగటున 3,200టన్నుల చెరుకును పంచదారగా అడుచున్నారు. శ్రామికులకు ఇండ్లు, నీటి, వైద్య సౌకర్యములు కల్పించుచున్నారు. ఇంకను రోజు ఒకటి 4000 టన్నుల చెరుకు అడునట్లు తమ ఫ్యాక్టరీలను విస్తరణచేయుచున్నారు. ఈ విధముగా నిజాం సుగర్ ఫ్యాక్టరి దినదినాభివృద్ధి గాంచుచున్నది.

స్థానికవార్తలు

షాలిబండలోని భారత గుణవర్ధక సంస్థ ఇంగ్లీషు మీడియములో మూడవ తరగతిని ప్రారంభించినదని నిర్వాహకులు తెలుపుతున్నారు. దీనిలో సీట్లు పరిమితముగాకలవు.

అధికార వికేంద్రీకరణ సిద్ధాంతానికి విజయం లభించటంగాని జరుగుతుందనీ అన్నారు.

హైస్కూలు విద్య పూర్తిచేసినవారికి ఉపాధికల్పించే పథకం

మలయాలో అమలు

కొలాలంపూరు, జూన్ 11

కొలాలంపూరుప్రాంతానికి చెందిన సంస్థల యజమానులు, తమ వద్దకు ఉద్యోగాల కొరకు వచ్చే యువతీయువకులను ఆరు నెలలపాటు కాసు (ప్రతిఫలం) తీసుకోకుండా ఊడిగముచేసే పథకంలో ఉద్యోగాలు యివ్వబడతాయని ఆశ చూపుతున్నారట. ఆరు నెలలపాటు ప్రతిఫలంముట్టచెప్పకుండా ఉద్యోగార్థులచే కొలువుచేయించే పథకాన్ని పథోజన విద్యా సంఘము యిప్పుడు అమలుజరుపుతున్నది. దీని వల్ల ఉద్యోగాపేక్షవున్న యువలోకానికి అనుభవము సంపాదించుటకు వీలేర్పడగలదని విశ్వసించబడుచున్నది.

ఈపథకపు ప్రతిపాదనను అంగీకరిస్తూ వందలకొలదిఉత్తరాలువాణిజ్య సంస్థలకు అభ్యర్థులనుంచి రాగలవని ఆశించబడుచున్నది.

హైస్కూలు విద్యపూర్తి చేసుకొని ఉద్యోగాలకొరకు వచ్చేవారిని విద్యార్హతలను గురించి కొలువులోపూర్వపు అనుభవం గురించి ఉద్యోగదాత ప్రశ్నల వర్షం కురిపిస్తున్న కారణాన యువకులకు ఉపాధి లభించటం దుర్లభమైనందున యీపథకం రూపొందించిదీనిద్వారా మలయా యువకులకు కొన్నిఉద్యోగాలోనైనా శిక్షణ లభించేటట్లు చేయాలన్న అభిలాషతో కృషిసాగించబడుచున్నదని పథోజన విద్యాసంఘ కార్యదర్శి ఒక ప్రకటన చేశారు.

కాంగ్రెసు సేవాదళ శిబిరం

హైదరాబాద్, జూన్ 11

రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ నేడుభువనగిరిలో కాంగ్రెస్ సేవాదళ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. వచ్చే జనరల్ ఎన్నికలలో పనిచేసే కార్యకర్తలకు శిక్షణ యివ్వడానికై యీశిక్షణ యివ్వడానికై యీశిబిరం వారంరోజులపాటు నిర్వహించబడుతుంది.

కార్మిక వివాదం

హైదరాబాద్, జూన్ 11

విజయవాడలోని ఆంధ్ర చేనేత కార్మికుల సంస్థలోని డిప్యూటీసూపర్‌వైజర్ శ్రీ యం. వి. ఎస్. శ్యామలరావును సంస్థ పాలకవర్గము పనినుంచి తొలగించినందువల్ల యేర్పడిన వివాదాన్ని పరిష్కారార్థం గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదించటము జరిగింది.

ఎలక్ట్రిక్ స్తంభందొంగతనం కేసు

సిద్దిపేట, జూన్ 11

శ్రీ పాండురంగారావు సిద్దిపేట సబ్ ఇన్‌స్పెక్టర్ పోలీస్ "విద్యుచ్ఛక్తి స్తంభముయొక్కదొంగతనం" కేసులో నారాయణరెడ్డి (సిద్దిపేట) భూమయ్య (పొన్నాల) అనువాండ్లను అరెస్టు చేసెను. నిందితులు వారమురోజుల క్రితము "పొన్నాల"నుండి స్తంభమును దొంగలించిరి. స్తంభము శ్రీనాసిరుద్దీన్ మామిడి తోటలో లభించెను.

రెండు విద్యుచ్ఛక్తి స్తంభములు, ఆరు గడ్డపారలు రెండు పారలు దొంగలింపబడ్డ కేసులో పైనిందితులుబాధ్యులు కాగలరు రెండు స్తంభములు శ్రీజిల్లా ఆనంతం యొక్క మిల్లునుండి తీసుకొనబడెను.

నిందితులు శ్రీ ఎం. ఎ. హుస్సేన్ మునిసిఫ్ న్యాయాధికారి సిద్దిపేటవద్ద హాజరు పరచబడి కేసు రిజిస్టరు చేయబడింది.

అలూరు తాలూకా గ్రామంలో పోలీసు బందోబస్తు

హైదరాబాద్, జూన్ 11

కర్నూలు (పశ్చిమ) జిల్లా ఆలూరు తాలూకాలోని బెల్‌డోనా గ్రామములో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు జూన్ 1వ తేదీ నుండి మూడు నెలలపాటు అక్కడ కాపుదలగా పోలీసు బలగాన్ని ఉంచుటకు రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

.....

ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌సంస్థ సభ్యుని విడుదల

హైదరాబాద్, జూన్ 11

షాద్‌నగర్ కుచెందిన న్యాయవాది మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌సంస్థ సభ్యుడు జాఫర్ హుస్సేన్‌ను కొన్ని అంశలు విధిస్తూ ఆయనను మొన్న డిటెన్‌షన్ నుంచి విడుదల చేయడం జరిగింది. జాఫర్ యికముందు ముస్లిమీన్ సంస్థతో జోక్యం పెట్టుకోరాదని మతతత్వానికి సంబంధించిన ప్రసంగాలు చేయకూడదని ఆయనపై పెట్టిన అంశలలో పేర్కొనబడింది.

.....

గజపతి నగరం పంచాయతీ

హైదరాబాద్, జూన్ 11

విశాఖపట్నంజిల్లా గజపతి నగర పంచాయతీకి పూర్తికాలపు కార్యనిర్వాహకోద్యోగిని నియమించాలని ప్రకటించబడినది.

గోల్కొండలోని ప్రభుత్వఉన్నత పాఠశాల

తరలింపు నిలుపుదల

హైదరాబాద్, జూన్ 11

గోల్కొండ ప్రాంతంలోని మిలటరీభవనాలలో నిర్వహించబడుతున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మరోచోటికి తరలించాలని ప్రభుత్వము లోగడ యిచ్చిన ఉత్తర్వులను నిలుపుదలచేస్తూ తాకీదులు వచ్చాయని తెలుస్తున్నది.

మిలటరీ గవర్నర్ పరిపాలన కాలంలో యీభవనాలలో విద్యాసంస్థను వుంచుటకు అనుమతి యివ్వబడినది. అనంతరం యేర్పడిన ప్రభుత్వము యీసంస్థను ఆభవనాలనుంచి ఖాళీచేయాలని ఉత్తర్వుచేసిందని చెప్పబడుచున్నది.

ఈసమస్య విషయములో శాసన సభ్యురాలు శ్రీమతి రోడామిస్త్రీ. కార్పొరేషన్ సభ్యుడు శ్రీవయ్య ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుట ప్రారంభించారు.

రాష్ట్రప్రభుత్వం యిచ్చిన తాజా ఉత్తర్వులలో యీసమస్య తుదివరి ప్రాకారమయ్యేవరకు ఆవిద్యా సంస్థను వున్నచోటినుంచి మరో చోటుకు తరలించనక్కరలేదని పేర్కొనబడ్డట్లు తెలుస్తున్నది.

ముల్కీసర్టిఫికెట్ల సమస్య

ఖమ్మం, జూన్ 11

ఖమ్మం జిల్లా కలెక్టరుకార్యాలయ సిబ్బంది ముల్కీసర్టిఫికెట్లు యివ్వటములో చేస్తున్న ఆలస్యం కారణంగా విద్యార్థుల సంబంధీకులు ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన వృత్తి, సాంకేతిక విద్యాసంస్థలలో విద్యనభ్యసించకోరు విద్యార్థులు నిన్న తమఆసంతృప్తిని వెల్లడించారు. కాలేజీలలో చేరటానికి నిర్ణయించిన ఆఖరు గడువు రోజుకైనా యీ ధృవపత్రాలు లభిస్తాయో లేదో అన్న సందేహంతో సతమతమౌతున్నారు.

మల్యాల గ్రామ పంచాయతీ వ్యవహారాలు

సిద్దిపేట, జూన్ 11

మల్యాల గ్రామ పంచాయతీసమావేశము మే 30 వ తేదిన లెక్కలు తనిఖీ చేయుటకై జరిగెను. సభ్యులు లెక్కలు చూడగా శ్రీ యుత ఎ. భూమారెడ్డి సర్‌పంచ్ రు. 400 ప్రభుత్వపు డబ్బు తప్పు లెక్కలు వ్రాసి కాజేసెను. రెండు సంవత్సరములకు పూర్వము జరిగిన పంచాయతీ ఎన్నికలలో 4 సీట్లకు కమ్యూనిస్టు అభ్యర్థులు ఎన్నుకొనబడగా మిగిలిన 2 సీట్లకు కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నుకొనబడిరి. లెక్కల సందర్భంలో శ్రీయుత బి. సిద్దయ్య(ఉపసర్‌పంచ్) ను సర్‌పంచ్ కొట్టెను. తనఖీలో చూడగా రు. 80 లు ఆనంతరెడ్డి (చెప రాసి) దస్తకతుతానేచేసెనియు మరియు రు. 75 లు ఆఫీస్ కిరాయ అని ఖర్చు వ్రాసి యజమానికి రు. 25 మాత్రమే యిచ్చి మిగతాడబ్బు కాజేసెను. రు. 3.50 జనవరి 26 న ఖర్చు కాగా రు. 25 లు వ్రాసెను. రు. 115 సఫాయిల జీతములని వ్రాసి 40 రూపాయలు మాత్రమే యిచ్చెను.

ఒక కేసు సందర్భంలో జమానతుగా పెట్టుకొన్న మూడు వందల రూపాయలు తనకు యివ్వలేదని బిలయ్య అనునతడు సభ్యులకు దరఖాస్తు పెట్టుకొనెను.

మొత్తము సభ్యులు సర్‌పంచ్ అక్రమ చర్యలకు తగుచర్య గైకొనవలసినదిగా తహసిల్దార్ వద్ద దరఖాస్తు పెట్టుకొనిరి.

సిద్దిపేట కళాశాల నుండి 90 శాతము పి.యు.సి. పరీక్షలో, నూటికి నూరు బి.ఏ. పరీక్షలో అత్యధికసంఖ్య ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయిరి. కళాశాల ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్ల కృషి కొనియాడదగినది.

ఉన్నత పాఠశాల పరీక్ష ఫలితాలలో ప్రధానోపాధ్యాయుల అసమర్థత వలన హెచ్.ఎస్.సి. పరీక్షయందు 30 శాతము మాత్రమే ఉత్తీర్ణులయిరి.

చిత్తూరు అడవులలో వేట నిషేధం

హైదరాబాదు, జూన్ 11

చిత్తూరు జిల్లాలోని పడమర ప్రాంతానికి చెందిన అడవులలో 725.19 చదరపు మైళ్ళలోపల కూర మృగాలను వేటాడరాదని చిత్తూరు జిల్లా కలెక్టరు నిషేధపు టుత్తరువులు జారీ చేశారు. వేటాడే లైసెన్సు లున్నవారికి కూడ యీ ఉత్తర్వులు వర్తిస్తాయని ఆయన ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

జబల్‌పూర్‌లో అర అంగుళం వర్షం

జబల్‌పూర్, జూన్ 11

జబల్‌పూర్ నగరంలో నేడు అర అంగుళము వర్షముకురిసిన ఫలితంగా యింతవరకున్న నేడి తీవ్రత నుండి విముక్తి లభించింది. పడబెయ్యవల్ల యీ జిల్లాలో పెక్కుమంది చనిపోయిన విషయం అందరికి తెలిసిందే. నేడు వర్షం కురిసినతర్వాత కూడ ఆకాశం మేఘావృతమై యుండింది.

నగర వార్తలు

ఉస్మానియా జనరల్ ఆస్పత్రి సిబ్బంది సంఘం

నిన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యవైద్య శాఖల సిబ్బంది యూనియన్ సమావేశములో ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలోని యూనియన్ శాఖ కార్యవర్గాన్ని రద్దుచేసి తర్వాత జరిపిన ఎన్నికలలో శ్రీ వి. నాగయ్య అధ్యక్షతన కొత్త కార్యవర్గ మేర్పడింది. యీ క్రింది వారు మిగతా సభ్యులుగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడు ఖాజాహుస్సేన్, కార్యదర్శులు శ్రీయుతులు పి కిషన్, ఎ. అజీలు కోశాధికారి సి నాగయ్య ఇంకా 15 మంది కార్యవర్గ సభ్యులుగా నియుక్తులైనారు.

సిలిండర్ ప్రేలుటవల్లనే ఆల్విన్ వర్క్స్‌లో దుస్సంఘటన సంభవించిందట

సనత్‌నగర్‌లోని ఆల్విన్ మెటల్ వర్క్స్‌లో యిరువురి మరణమునకు కారణమైన ఒక దుస్సంఘటన వివరాలు మరికొన్ని తెలిసినవి.

చంద్రశేఖర్ అను అప్రెంటిస్ ఇంజనీర్ రిఫ్రిజరేటర్ కంప్రెస్డు ఏర్ సిలిండర్‌పై పనిచేయుచుండగా అది ఆకస్మాత్తుగా పేలి సమీపములో ఉన్న మరో అప్రెంటిస్ సయాద్ ఇబ్రహీంకు బ్యారెల్ తగిలిందట. ఇద్దరూ తీవ్రంగాగాయపడగా గాంధీ వైద్యాలయములో చేర్చినా లాభము లేకపోయింది. గాయాలు తగిలిన మరో వ్యక్తి పరిస్థితి నయముగా యుంది.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

హుజూరాబాద్, జూన్ 11

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జమ్మికుంట మాధ్యమిక పాఠశాల ఆవరణలో ఈనెల 6వతేది గౌ॥ శ్రీ పి.వి జి. రాజు ఆరోగ్య శాఖామాత్యుల వారి రాక సందర్భమున జరిగినది.

ఈ సమావేశమునకు శ్రీయుత డాక్టర్ నర్సింహారాజు జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షత వహించిరి. జాతీయ గీతానంతరం శ్రీయుత కిష్టంరాజుగారు జమ్మికుంట మండల కాంగ్రెస్ పక్షమున గౌ॥ మంత్రిగారికి సన్మాన పత్రము సమర్పిస్తూ క్లుప్తముగా నుపన్యసించిరి. వీరి ఉపన్యాస సారాంశ మేమనగా కాంగ్రెస్ కార్యాలయములో బాధ్యతగా పనిజేయడం లేదనియు, జమ్మికుంట గ్రామములో ప్రసూతి శాల అత్యవసరమనియు, పాత జమ్మికుంటలో ఎన్నిఆర్జీలో పెట్టుకున్నను ఎలక్ట్రికశాఖవారు విద్యుచ్ఛక్తి స్తంభములువేసి కరంటు యివ్వలేదనియు వివరించిరి. ఆ తర్వాత శ్రీయుత పి. నరసింగరావుగారు యం. యల్. ఏ. మరియు శ్రీయుత పి. గోపాలరెడ్డి కోరపల్లిగారు ఉపన్యసించిరి. వీరి ఉపన్యాసముల సారాంశ మేమనగా కాంగ్రెస్ సంస్థ యొక్క అభిమానులు కార్యకర్తలలో చీలికలు వచ్చినయడల ఇతరసంస్థలకుబలముచేకూరి కాంగ్రెస్ సంస్థ బలహీనమై పోగలదనియు వ్యక్తిగత ద్వేషాలను ఎన్నికలలో చూపరాదనియు ముఖ్య నాయకులు సమావేశమై పోటీలేకుండా పరిష్కారము చేసుకొన వలయుననియు, కాంగ్రెస్ సంస్థయొక్క క్రమశిక్షణను పాటించవలయుననియు చెప్పిరి. అతర్వాత శ్రీ పి.వి.జి. రాజు మంత్రిగారు ఉపన్యసించిరి. వీరి ఉపన్యాస సారాంశ మేమనగా కాంగ్రెస్ సంస్థలో సోషలిస్టు సమాజ నియమములను పాటించవలయుననియు, కాంగ్రెస్ సంస్థలో ముఠా తత్వములు, కుల తత్వములు సమసిపోవలయుననియు, చిన్నవారిని పెద్దచేయుటకు ప్రయత్నించడంకన్న పెద్దవారిని చిన్నవారిని సమానస్థాయిలోనుంచుటకుప్రయత్నించవలెననియు దీనికొరకై నేను16సంవత్సరములనుండి కృషిచేస్తూ యున్నాననియు మడివిరి. అతర్వాత శ్రీయుత జె. చొక్కారావుగారు జిల్లాపరిషత్‌వారు చేయుచున్న నిర్మాణ కార్యక్రమములను వివరించిరి. అతర్వాత శ్రీ డాక్టర్ నర్సింహారాజుగారు అధ్యక్షోపన్యాసమిచ్చిరి. అధ్యక్షోపన్యాసానంతరం శ్రీయుత బి సీతారాం నాయుడు తాలూకాకాంగ్రెసు కార్యదర్శిగారు గౌ॥ మంత్రిగారికిని సభలో నున్న కార్యకర్తలందరికి దన్యవాదములర్పించిరి. ముఖ్యముగా ఈ సమావేశమునకు సుమారు (400) మంది కార్యకర్తలు విచ్చేసిరి. జయజయధ్వానములతో సభ ముగిసెను. ఈ సమావేశానంతరం గౌ॥మంత్రిగారు వావిలాల పంచాయతీ బోర్డువారి యాహ్వానముపై ఎలక్ట్రికీ దీపారంభ ఉత్సవమునకు వావిలాల గ్రామమునకు వెళ్ళిరి.

బౌద్ధభిక్షువుల రష్యాయాత్ర

రంగూన్, జూన్ 11

సోవియట్ రష్యాలోని బౌద్ధుల కేంద్రసంఘ ఆహ్వానముపై ప్రపంచ బౌద్ధసంఘాధ్యక్షులు న్యాయమూర్తి యుచాన్ హటూన్ నాయకత్వాన నలుగురుసభ్యులుగల బౌద్ధబృందము యీనెల 14 న రష్యా వెళ్ళుతున్నది. అక్కడ ఈ బృందం మూడువారాల పాటు గడుపుతుంది ఈబృందంమార్గమధ్యలో పెకింగ్‌లోనైనా బౌద్ధసంఘ సభ్యుల ఆతిథ్యం స్వీకరిస్తుంది. రష్యాలో పర్యటన పూర్తి అయిన తర్వాత వారాన్సనీదుగా తూర్పుజర్మనీ,లండన్ రోము నగరాలను దర్శించి ఆయా ప్రాంతాలలో యీసభ్యులు ఉపన్యాసాలు యిస్తారు. (నేషన్)

ఆఫ్రికన్‌లకు వార్షిక వైద్యపరీక్ష యేర్పాటు

సాలిస్‌బరీ నగరంలో

సాలిస్‌బరీ, జూన్ 11

సాలిస్‌బరీ మునిసిపల్ ప్రాంతంలో ఉండేఆఫ్రికాజాతులవారికి ఇకముందు ప్రతియేడు వైద్యపరీక్షచేయించుకొనే అవకాశం కల్పించబడింది. ఆఫ్రికాజాతీయుని పనిలో పెట్టుకొన్న యజమాని కనీసం 12నెలలకొకసారియైనా వీనికి వైద్యపరీక్ష చేయించనిపక్షంలో ఆయనకు 20 పౌనులు జరిమానా, 8 నెలల ఖయిదు శిక్ష విధించబడుతుందని తెలుస్తున్నది.

ఇండ్లలోపనికి కుదిరిన ఆఫ్రికన్ ఆడ, మగ నౌకర్లకు కూడ ఈ నిబంధనలు వర్తింప జేయబడినాయని యీ ప్రదేశాన్ని చూడవచ్చిన ఆఫ్రికన్లకు కూడ యివి అమలుపరచబడతాయని నగర ఆరోగ్య శాఖ అధికారి వెల్లడించారు.

నాటో రాజ్యాలనుండి ఆయుధాల కొనుగోలు

పోర్చుగీస్ ప్రభుత్వముచే

లండన్, జూన్ 11

అంగోలాలో విప్లవకారుల అణచడానికై పోర్చుగల్ నాటోరాజ్యాల నుండి ఆయుధాల కొంటున్నది.పోర్చుగీస్ సైనిక ప్రధానాధికారి జనరల్ లుసిడాకామెరాపినా ప్రస్తుతం లండనులో ఉన్నారు. బ్రిటిష్ ప్రభుత్వము నుండి ఆయుధాల కొనుగోలుకు సంప్రదిస్తున్నారు. పక్షము రోజుల క్రితం పోర్చుగల్ పశ్చిమ జర్మనీనుండి ఆయుధ సామగ్రిని కొన్నది.

గీత పారిశ్రామిక సంఘ ఎన్నికలు

సిద్దిపేట, జూన్ 11

గీత పారిశ్రామిక సహకారసంఘం యొక్క ఎన్నికలు శ్రీయుత రాధాకృష్ణ సహకార సంఘముల రిజిస్ట్రారు ఆధ్వర్యములో యిక్కడ జరిగినవి. శ్రీయుత గాదగాని వెంకటయ్య ఈ సంఘ అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. శ్రీయుత మార్కు బాలయ్య కార్యదర్శిగా, శ్రీయుత బాలమల్లు కార్యాలయపు కార్యదర్శిగా మరియు ఈ దిగువవారు సభ్యులుగా ఎన్నుకొనబడిరి:

శ్రీయుతులు జి. బాలమల్లు, జి. లింగయ్య. జి. ఎల్లయ్య, ఎం. మల్లయ్య, ఐ. వెంకటయ్య, కె. పోచయ్య మరియు పి. చంద్రయ్య.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా శ్రీమతి పి. యాదమ్మ (రాజమ్మ కుమార్తె) సాకిన్ మొహల్లా లంగర్ హౌజ్ లంగర్ హౌజులో నున్న 9-2-141 నంబరుగల ఒక పెంకుటిల్లును మీర్ ముఖ్తార్ అలీసాహెబ్ వ॥ నియాజలీ సాకిన్ లంగర్ హౌజు మండిరు. 3200 కు కొనుటకు నిశ్చయించుకొని రు. 200 లయినవాయిచ్చినది. ఈ ప్రకటన తేదీ నుండి ఒక వారం లోగా పై గృహ విషయంలో యెవరికైనా ... యున్న దస్తావేజుల యక్షలగా వాటో కలసి తనిఖీయా చేసుకోవాలి లేకున్న గడువు తర్వాత కొనుట ఖాయపరచుకొని రిజిస్టర్ చేయించుకోబడును. ఆ తర్వాత యెట్టిఆక్షేపణయు చెల్లనేరదు.

ఇట్లు
గులాంఅహమద్ ఖాన్,
సాకిన్ మొహల్లా
బేరూన్ దరీచమాత
ఇంటి నంబరు 17-5-55.

నెహ్రూపేర మాస్టర్ తారాసింగ్‌చేతురో లేఖ

ముసాయిదా సిద్ధమైందట

అమృత్‌సర్, జూన్ 11

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నెహ్రూపేర ఒక లేఖకు ముసాయిదా సిద్ధము చేశారని తెలిసింది. నేడు అకాలీ నాయకులతో మాస్టర్ తారాసింగ్ యీ లేఖను గూర్చి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గూర్చి ముచ్చటించారట. లేఖలోని అంశాలు వెల్లడించబడలేదు. కాని యీ లేఖ ద్వారా రాష్ట్రమంతటా జరిగిన అకాలీలఅరెస్టులపై శ్రీ నెహ్రూ దృష్టిని మళ్ళించుటకు మాస్టర్ తారాసింగ్ ఉద్దేశించినట్లు తెలియుచున్నది.

జూన్ 12 న మృతవీరుల దివసం

జరుపుటకు ఆదేశాలు

ఈమధ్య అరెస్టు చేయబడిన అకాలీలనందరిని జామీనుపై విడుదల చేయించి వారి కేసులలో సహాయపడుటకు రాష్ట్రమందలి అకాలీ కార్యకర్తలందరికి ఆదేశాలంపబడినవని నివిచట అకాలీదళ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. క్రింది కోర్టులు జామీనుపై అధిక మొత్తాలను కోరినప్పుడు ఆ మొత్తాలను తగ్గించుటకు హైకోర్టును కోరాలని ఆ ఆదేశాలలో తెలుపబడిందట. పంజాబీ సూబా ఉద్యమములో గత సంవత్సరం అసువులను గోల్పోయిన వీరుల సంస్మరణార్థమై జూన్ 12 న రాష్ట్రమంతటా "మృతవీరుల" దివసం జరుపాలిందిగా కూడ కేంద్ర కార్యాలయము ఆదేశాలంపిందట.

ఉస్మాన్‌షాహి మిల్స్ లిమిటెడ్

ప్రకటన

కంపెనీ రిజిష్టర్ కార్యాలయములో 21-6-1961న జరుపనున్న 38వ వార్షిక సర్వసభ్య సమావేశమునందు కంపెనీల చట్టపు 257 సెక్షన్ ననుసరించి కంపెనీ డైరెక్టర్‌గా శ్రీ శివనారాయణ్ కె. దాగాను ప్రతిపాదించుటకు కంపెనీ సభ్యునినుండి 1956 కంపెనీల చట్టపు 190 మరియు 261 ప్రకారము ప్రత్యేక నోటీసువచ్చి యున్నందున, ఆ ఉద్దేశ్యముతో దిగువ తీర్మానమును ప్రత్యేక తీర్మానముగా ఆమోదించబడునని ఇందు మూలమున తెలుపనైనది.

ప్రత్యేక తీర్మానము

కంపెనీ మేనేజింగ్ ఏజంట్లు, (బోర్డులో ఇద్దరు ఎక్స్ అఫిషియో డైరెక్టర్ల నియామకమునకు అధికారము పొందినవారు) బన్సీలాల్ బిసేసర్ దాస్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క శ్రీ శివనారాయణ్ కె. దాగా ఇందుమూలమున కంపెనీ డైరెక్టర్‌గా నియమించబడినాడని 1956 కంపెనీల చట్టపు 261 సెక్షన్ నిబంధనలు మరియు (వూడే యెడల) వర్తించే ఇతర నిబంధనల ననుసరించి తీర్మ